మహీంద్రా ట్రాక్టర్ షోరూమ్‌నందు పనిచేయుటకు డేటా ఎంట్రీ ఆపరేటర్ కావలెను. అర్హత: డిగ్రీతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం (MS Office, Tally ERP) ఉన్నవారు కావలెను. ఆకర్షణీయమైన జీతం. శ్రీ గోపాల్ ఆటోమోటివ్ లిమిటెడ్, కాకినాడ. సెల్: 80085 77055, 94401 56633.

WANTED
1) Supervisor with Exp. More than 40 yrs Prefered should know. Accounting, Computer, Pharmacy work M/F
2) Female Staff
Qul: inter & above - No Night Duties
Dr. SAHITYA's DERMA CURE
First Floor, above Bank of Baroda, Danavaipeta, Rajahmundry.
77997 77573

ప్రముఖ విద్యాసంస్థ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన డ్రైవర్లు కార్ మరియు బస్సు (హెవీ లైసెన్స్) నడుపుటకు కావలెను. (2 Nos) సెక్యూరిటీ గార్డ్స్ (12 గంటలు) & సహాయకులు కావలెను. సాంబమూర్తినగర్ 5th స్ట్రీట్, కాకినాడ. ✆ 62811 15155.

కాకినాడ, గాంధీనగర్‌లో ప్రైవేట్ హాస్పిటల్ నందు పనిచేయుటకు GNM/ ANM Female/ Male కావలెను. సంప్రదించండి: ✆ 90638 51568/ 88865 50044.

హైదరాబాదు కొంపల్లి దగ్గర ఇంట్లోనే ఉండి వంట కొరకు అనుభవం గల స్త్రీ కావలెను. జీతం 20 వేలు మరియు 2 సం॥ల పాపను చూసుకోవడానికి 30 సం॥ల లోపు స్త్రీ కావలెను. జీతం: 18 వేలు. Ph: 8801638044, 9908820474.

DRIVERS

కాకినాడ, సాలిపేట పావనికృష్ణ హాస్పిటల్ డాక్టరు గారు దగ్గర కారు డ్రైవర్‌గా పనిచేయుటకు 40 సం॥ పైబడిన వయస్సు గలవారు కావలెను. ✆ 98481 20353, 85558 31912.

CATERING

రాయపూర్ (ఛత్తీస్‌ఘడ్) ఊరులో క్లౌడ్ కిచెన్‌లో తెలుగు వెజ్ వంటలు చేయడానికి ఒక అనుభవశాలియైన కుక్ కావాలి. జీతము వంట నైపుణ్యాన్ని బట్టి. సంప్రదించండి - 9425203443

SECURITY GUARDS

తాడేపల్లిగూడెం, రావులపాలెం జంగారెడ్డిగూడెం, తణుకు, ఏలూరు, భీమవరం & తూర్పు / పశ్చిమ గోదావరిలో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 గం॥ డ్యూటీ, 50 సం॥లోపు. జీతం: 13,000 - PF-ESI. Ph: 72880 04466.

కాకినాడ వివేకానంద పార్క్ దగ్గర సెక్యూరిటీ గార్డ్స్‌గా పని చేయుటకు కావలెను. జీతం: 10వేలు నుండి 14వేలు వరకు కాంటాక్ట్: 97057 67888.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5.35 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

ఈనాడు ప్రతిభ

pratibha.eenadu.net/eenadupratibha.net

ప్రభుత్వ ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

కరెంట్ అఫైర్స్



✦ గోవాలో ఏటా నిర్వహించే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఐఎఫ్ఎఫ్ఐ) 55, 56వ ఎడిషన్లకు డైరెక్టర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?

జ: ప్రముఖ భారత దర్శకుడు శేఖర్ కపూర్

✦ 2024–2025 సంవత్సరానికి 'ఆసియా డిజాస్టర్ ప్రిపేర్డ్‌నెస్ సెంటర్ (ఏడీపీసీ) అధ్యక్ష బాధ్యతలను ఇటీవల ఏ దేశం చేపట్టింది?

జ: భారత్

మాదిరి ప్రశ్నలు

(ఎన్‌డీఎంఏ సభ్యుడు, విభాగాధిపతి రాజేంద్రసింగ్ 2024, జులై 25న ఏడీపీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు)

✦ దేశంలోనే తొలిసారిగా ఏ ఓడరేవులో సమగ్ర వ్యవసాయ ఎగుమతి సౌకర్యాన్ని (ఇంటిగ్రేటెడ్ అగ్రి ఎక్స్‌పోర్ట్ ఫెసిలిటీ) అభివృద్ధి చేస్తున్నారు? (ఈ ప్రాజెక్టు విలువ రూ.284.19 కోట్లు. విస్తీర్ణం 67,422 చదరపు మీటర్లు. ఈ ఓడరేవు ఇప్పటికే దేశంలో మొదటి 100 శాతం ల్యాండ్ లార్డ్ పోర్టుగా గుర్తింపు పొందింది.)

జ: జవహర్‌లాల్ నెహ్రూ పోర్టు, ముంబయి

✦ 'వరల్డ్ హెపటైటిస్ డే'ను ఏటా ఏ రోజు నిర్వహిస్తారు? ('ఇట్స్ టైం ఫర్ యాక్షన్' అనేది ఈ ఏడాది థీమ్.)

జ: జులై 28

✦ దేశంలో 500వ కమ్యూనిటీ రేడియో స్టేషన్ 'అప్నా రేడియో 90.0 FM'ను ఇటీవల ఎక్కడ ప్రారంభించారు?

జ: ఐజ్వాల్

మరింత సమాచారం

ప్రిపరేషన్ టెక్నిక్

అన్ని సబ్జెక్టులను చదవడానికి, రివిజన్‌కు వీలు కల్పించే విధంగా స్టడీప్లాన్ సిద్ధం చేసుకోవాలి. సబ్జెక్టుల వారీగా అభ్యర్థుల బలాలు, బలహీనతల ఆధారంగా ఆ ప్రణాళిక ఉండేలా చూసుకోవాలి.

డీఎస్సీ/టెట్ - 2024
తెలుగు కంటెంట్

పదోతరగతి

తెలుగు

ప్రత్యక్ష దైవాలు



తల్లిదండ్రుల సేవను మించిన ధర్మం లేదు!

ప్రశ్నలు జవాబులు

1) 'ప్రత్యక్ష దైవాలు' పాఠం రచించిన కవి గురించి రాయండి. (4 మా.)

జ: 'ప్రత్యక్ష దైవాలు' పాఠం రచించిన కవి ఎఱ్ఱన.

కాలం: క్రీ.శ.14వ శతాబ్దం. **తల్లిదండ్రులు:** పోతమ్మ, సూరనలు. **జననం:** పాకనాడు సీమ (నెల్లూరు జిల్లా కందుకూరు సమీపంలోని గుడ్లూరు గ్రామం). **ఉద్యోగం:** అద్దంకిని రాజధానిగా చేసుకుని పరిపాలించిన ప్రోలయ వేమారెడ్డి ఆస్థాన కవి. **రచనలు:** రామాయణం, హరివంశం, అరణ్యపర్వశేషం, నృసింహపురాణం **బిరుదులు:** శంభుదాసుడు, ప్రబంధ పరమేశ్వరుడు. **రచనా శైలి:** సూక్తి వైచిత్రితో పేరెన్నిక గన్నది. ◆ ప్రస్తుత పాఠ్యాంశాన్ని మహాభారతంలోని అరణ్యపర్వంలోని 5వ ఆశ్వాసం నుంచి గ్రహించారు.

2) వృద్ధాశ్రమాలు పెరిగిపోతున్న నేటి రోజుల్లో 'తల్లిదండ్రుల సేవను మించిన ధర్మం లేదు' అనే ధర్మవ్యాధుడి అభిప్రాయ ప్రాధాన్యతను పాఠం ఆధారంగా వివరించండి. (8 మా.)

జ: తల్లిదండ్రుల సేవను మించిన ధర్మం లేదని మన పురాణాలు, ఇతిహాసాలు, శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. ✦ తల్లిదండ్రులే పిల్లలకు ప్రత్యక్ష దైవాలు. ✦ వారిని కష్టపెట్టకూడదు. ✦ కేవలం అమ్మానాన్నలను పూజించడం తప్ప వేరే దైవాన్ని కూడా పూజించని ధర్మవ్యాధుడు ధర్మాత్ముడు అయ్యాడు. ✦ వేదాలు, శాస్త్రాలు చదివిన కౌశికుడి లాంటి వ్యక్తికి కూడా ధర్మసూక్ష్మాలు తెలిపాడు. ✦ మనకు శరీరాన్నిచ్చి, పెంచి, పోషించి ఒకస్థాయికి తీసుకుని వచ్చిన తల్లిదండ్రులను మించిన దైవం లేదని ధర్మవ్యాధుడు తన మాటలు, ఆచరణ ద్వారా నిరూపించాడు. ✦ తల్లిదండ్రులను పట్టించుకోకుండా ఎంత జ్ఞానం సంపాదించినా, పుణ్య కార్యాలు చేసినా ప్రయోజనం లేదు. ✦ యజ్ఞాలు, వ్రతాలు, పూజలు అన్నీ చేసిన ఫలితం తల్లిదండ్రుల సేవ వల్ల లభిస్తుంది. ✦ ఇంట్లో కన్నవారి రూపంలో ఉన్న ప్రత్యక్ష దైవాలను వదిలి జ్ఞానం, పుణ్యం కోసం ఎక్కడెక్కడికో వెళ్లడం వెర్రితనం.

ముఖ్యమైనవి మరికొన్ని..

8 మార్కుల ప్రశ్నలు

1) ప్రత్యక్ష దైవాలు పాఠం సారాంశాన్ని మీ సొంత మాటల్లో రాయండి.

2) ఈ పాఠం ఆధారంగా ధర్మవ్యాధుడి వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి.

జవాబుల కోసం

– చెరుకూరి వేంకట సూర్యనారాయణ శర్మ

ఇండియన్ జాగ్రఫీ

మనుగడకు మూలాలు.. ప్రగతి సాధనాలు!

ఆధునిక ప్రపంచం మనుగడ అంతా శక్తివనరులపైనే ఆధారపడి నడుస్తోంది. విద్యుత్తు తయారీకి, వాహనాలు నడిచేందుకు, వివిధ ఉత్పత్తులకు శిలాజ ఇంధనాలే ప్రధాన ఆధారాలు. ఆర్థిక, అభివృద్ధి కార్యకలాపాల్లో వాటిని విస్తృతంగా వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో సంప్రదాయ ఇంధన వనరులైన బొగ్గు, ముడిచమురు, సహజవాయువు, అణుశక్తికి సంబంధించిన ప్రాథమికాంశాలను పరీక్షార్థులు తెలుసుకోవాలి. దేశంలో వాటి లభ్యత, విస్తరణ, ఉత్పత్తి తీరుతెన్నులు, ఆ కార్యకలాపాల్లో నిమగ్నమైన భారత ప్రభుత్వ సంస్థల గురించి అవగాహన కలిగి ఉండాలి.



రావత్‌భటాలోని రాజస్థాన్ అటామిక్ పవర్ ప్రాజెక్ట్ (ఆర్‌పీపీ)

శక్తివనరులు

ఆధునిక యుగంలో దేశ ఆర్థిక వ్యవస్థను నిర్దేశించే ప్రధాన కారకం శక్తివనరు. ఏదైనా ఒక దేశం వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి చెందడానికి ఇది చాలా అవసరం. ఒక ప్రదేశ ఆర్థిక అభివృద్ధి, అక్కడి శక్తిసంపద, దాన్ని వినియోగిస్తున్న విధానంపై ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం శక్తివనరులను ప్రాథమిక స్థాయి నుంచి అంటే ఆహార పదార్థాలను వండుకోవడం నుంచి ఆధునిక స్థాయి అంటే పరిశ్రమలు, వ్యాపారం, రవాణా, సమాచార అభివృద్ధి వరకు బహుళ ప్రయోజనాల కోసం వినియోగిస్తున్నారు. మూలాధారం, వినియోగం ఆధారంగా శక్తివనరులను రెండు రకాలుగా పేర్కొనవచ్చు. అవి 1) వాణిజ్యేతర శక్తి 2) వాణిజ్య శక్తి. అటవీ ఉత్పత్తులు, కర్రబొగ్గు, ఆవు పేడ, వ్యవసాయ వ్యర్థాలు, పశువుల శక్తి మొదలైనవి వాణిజ్యేతర శక్తి వనరులు. నేలబొగ్గు, సహజవాయువు, జలవిద్యుత్తు, చమురు (క్రూడ్ ఆయిల్), పవనశక్తి, సౌరశక్తి, అణుశక్తి మొదలైనవి వాణిజ్య శక్తికి ఉదాహరణలు. మరోవిధంగా శక్తివనరులు రెండు రకాలు అవి-

> దేశంలో బొగ్గు ఉత్పత్తిలో ముందంజలో ఉన్న రాష్ట్రాలు ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, మధ్యప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్. ప్రస్తుతం 90% బొగ్గు ఉత్పత్తి ఉపరితల గనుల ద్వారా జరుగుతోంది. భారత్ బొగ్గును నేపాల్, బంగ్లాదేశ్, భూటాన్‌కు ఎగుమతి చేస్తూ; ఇండోనేసియా, దక్షిణాఫ్రికాల నుంచి దిగుమతి చేసుకుంటోంది.

1) **తరిగిపోయేవి:** వాడిన కొద్దీ నిల్వలు తగ్గిపోతూ ఉంటాయి. పునరుత్పత్తి చేయడం కుదరదు. వీటినే సంప్రదాయ ఇంధన వనరులు అంటారు. అవి- బొగ్గు, చమురు, సహజవాయువు, అణుశక్తి, యురేనియం, థోరియం.

2) **తరగనివి:** ఎంత వాడినా, ఎన్నిసార్లు వాడినా తరిగిపోవు. మళ్లీ మళ్లీ ఉపయోగించవచ్చు. వీటినే సంప్రదాయేతర ఇంధన వనరులు అంటారు. అవి నీరు, గాలి, సూర్యరశ్మి మొదలైనవి.

దేశంలో వాణిజ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని బొగ్గు, ముడిచమురు, అణుశక్తి, సహజవాయువు, జలవిద్యుత్తును వినియోగిస్తున్నారు. నేడు సౌరశక్తి, పవనశక్తి, సముద్ర తరంగాల శక్తి, జీవశక్తి (బయోఎనర్జీ) ఉత్పత్తి, వాడకమూ పెరిగింది.

సంప్రదాయ ఇంధన వనరులు

బొగ్గు: ఇంధన వనరుల్లో ప్రధానమైంది. దేశంలో జరిగే విద్యుత్తు ఉత్పత్తిలో 50% పైగా బొగ్గు ద్వారానే జరుగుతోంది. ప్రపంచంలో అధిక బొగ్గు నిల్వలున్న దేశాల్లో భారత్ 5వ స్థానంలో (2023-24 - 378.21 బి.టన్నులు) ఉంది. (మొదటి నాలుగు స్థానాల్లో అమెరికా, రష్యా, ఆస్ట్రేలియా, చైనా ఉన్నాయి.) ప్రపంచంలో బొగ్గు ఉత్పత్తి దేశాల్లో భారత్‌ది రెండో స్థానం (2023-24- 997.25 మిలియన్ టన్నులు). (మొదటి స్థానంలో చైనా, మూడో స్థానంలో ఇండోనేసియా ఉన్నాయి.) బొగ్గును 'నల్లబంగారం' అంటారు. దేశంలో బొగ్గు నిక్షేపాలు రెండు రకాలు.

గోండ్వానా రకం నిక్షేపాలు: ఇవి కార్బోనిఫెరస్ యుగంలో ఏర్పడ్డాయి. మహానది, సోన్, నర్మద, దామోదర్ నదీ లోయ ప్రాంతాల్లో; తెలంగాణ, ఏపీలోని గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఉన్నాయి. దేశంలోని మొత్తం బొగ్గులో 98%ఈ రకమే. నాణ్యమైన ఆంథ్రసైట్, బిట్యుమినస్ రకానికి చెందింది.

టెర్షియరీ రకం: ఇది లిగ్నైట్ రకానికి చెందింది. అస్సాం, శివాలిక్ కొండల వద్ద రాజస్థాన్, కశ్మీర్‌లో; తమిళనాడులోని కడలూర్ జిల్లా నైవేలి, గుజరాత్‌లోని కచ్ ప్రాంతాల్లో లభిస్తుంది. దేశం బొగ్గు నిల్వల్లో ఈ రకం 2% మాత్రమే.

బొగ్గు రకాలు: బొగ్గు ఏర్పడే క్రమంలో ఒత్తిడి, ఉష్ణోగ్రత, కాలం ఆధారంగా పలు రకాలుగా ఏర్పడతాయి. బొగ్గులో మందం, గట్టిదనం, తేమశాతం, బూడిద రకం వేరుగా ఉంటాయి.

ఆంథ్రసైట్: ఇది నాణ్యమైంది, దృఢమైంది. నలుపు రంగులో ఉంటుంది. ఇందులో 80% పైగా కార్బన్ ఉంటుంది. జమ్ము-కశ్మీర్‌లో లభిస్తుంది. మండేటప్పుడు నీలి రంగులో ఉంటుంది.

బిట్యుమినస్ రకం: మెత్తగా ఉంటుంది. దేశంలో అత్యధికంగా ఉన్నది ఇదే. దీనిలో కర్బనం 40-80%, తేమ 15-40% ఉంటుంది. ఝార్ఖండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్‌ల్లో లభిస్తుంది.

లిగ్నైట్: దీన్ని గోధుమ రంగు బొగ్గు అంటారు. 40%-50% కర్బనం, 35% తేమ ఉంటుంది. నైవేలి (తమిళనాడు), పల్నా (రాజస్థాన్), లక్ష్మీపుర్ (అస్సాం), కారేవా (జమ్ము-కశ్మీర్)ల్లో లభిస్తుంది. తమిళనాడులో లిగ్నైట్ నిక్షేపాలు అధికం.

> దేశంలో 1774లో అప్పటి బ్రిటిష్ గవర్నర్ జనరల్ వారెన్ హేస్టింగ్స్ అనుమతితో మొదటిసారిగా పశ్చిమ బెంగాల్‌లోని 'రాణిగంజ్' వద్ద బొగ్గు గనుల తవ్వకం ప్రారంభమైంది.
>
> ప్రపంచ థర్మల్ విద్యుత్తు వినియోగంలో భారత్ మూడో స్థానంలో ఉంది. మొదటి రెండు స్థానాల్లో చైనా, అమెరికా ఉన్నాయి.

పీట్: దీనిలో 40-50% కర్బనం ఉంటుంది. బొగ్గు తయారయ్యే క్రమంలో ఏర్పడుతుంది. దీన్ని కాల్చినప్పుడు పొగ, బూడిద ఎక్కువగా వస్తాయి.

ముడిచమురు: పెట్రోలియం అంటే శిలాజ ఇంధనం. దీని నుంచే పెట్రోలు, డీజిల్, కిరోసిన్ లభిస్తాయి. దేశంలో మొదట అస్సాంలోని మాకూమ్ (1867)లో ముడిచమురు గుర్తించగా, అస్సాంలోని డిగ్బాయ్ (1889)లో తొలుత చమురు వెలికితీశారు. సహర్ కటియ, కాంభట్ సింధుశాఖ, బాంబే హై వద్ద పెట్రోలియం నిల్వలను గుర్తించారు. 1956లో భారత్‌లో ఓఎన్‌జీసీ (ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్) ఏర్పడింది. నాటి నుంచి దీని పర్యవేక్షణలో చమురు నిల్వల అన్వేషణ, వెలికితీత జరుగుతోంది. 2024, సెప్టెంబరు 19 నాటికి భారత్‌లో గుర్తించిన చమురు నిల్వల అంచనా 410.5 మిలియన్ మెట్రిక్ టన్నులు. 2023-24 నాటికి వెలికితీసిన ముడిచమురు 29.4 మిలియన్ మెట్రిక్ టన్నులు.

> ఒక బారెల్ ముడిచమురు నుంచి 42% పెట్రోలు, 22% డీజిల్, 9% జెట్ ఇంధనం, 5% కిరోసిన్, 4% ఎల్‌పీజీ, 18% ఇతర పదార్థాలు వస్తాయి.
>
> ప్రపంచ పెట్రోలు వినియోగంలో భారత్ మూడో స్థానంలో ఉంది. మొదటి స్థానంలో అమెరికా, రెండో స్థానంలో చైనా ఉన్నాయి.

సహజ వాయువు: భారత్‌లో సహజవాయువు పరిశ్రమ 1960ల్లో అస్సాంలోని డిగ్బాయ్, మహారాష్ట్రలోని ముంబయి హై ఫీల్డ్‌లో ప్రారంభమైంది. 2020-21 లెక్కల ప్రకారం దేశంలో మొత్తం సహజవాయువు నిల్వలు 1,372.62 బి.క్యూబిక్ మీటర్లు. మొత్తం నిక్షేపాల్లో సముద్ర తీరప్రాంతాల్లో ఎక్కువగా ఉండగా, పశ్చిమ తీరంలో 23.7%, తూర్పు తీరప్రాంతాల్లో 41%గా ఉంది. దేశంలో ఉత్పత్తి అయ్యేమొత్తం సహజవాయువులో 75% ఓఎన్‌జీసీ ఉత్పత్తి చేస్తుంది.

అణుశక్తి: అణుశక్తికి కావాల్సినవి యురేనియం, థోరియం నిల్వలు. దేశంలో కేరళ, తమిళనాడు రాష్ట్రాల తీరప్రాంతంలో ఇల్మినైట్, మోనోజైట్ ఖనిజాలు లభిస్తాయి. ఇల్మినైట్ నుంచి టిటానియం, మోనోజైట్ నుంచి థోరియం వస్తాయి. యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను 1967లో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం దేశంలో 6,780 మెగావాట్ల సామర్థ్యంతో 7 వేర్వేరు కేంద్రాల్లో మొత్తం 24 అణువిద్యుత్తు రియాక్టర్లు పనిచేస్తున్నాయి. 1972లో రాజస్థాన్‌లోని కోటా సమీపంలో రెండో అణువిద్యుత్తు కేంద్రాన్ని రావత్‌భటాలో స్థాపించారు.



రచయిత: డాక్టర్ గోపగోని ఆనంద్

సీతారామపురం.. లంకావాసం!

కొకినాడ జిల్లా తాళ్లరేవు మండలం కోరింగ పంచాయతీ సీతారామపురం గ్రామస్థులు చక్కని పేరున్న ఊరిలో ఉంటున్నా.. ఇళ్లచుట్టూ నీటితో లంకావాసం సాగిస్తున్నామని వాపోతున్నారు. రోజుల తరబడి ఇళ్ల చుట్టూ వర్షపు నీరు ఉండడంతో రాకపోకలకు యాతనపడుతున్నారు. సమస్యను పరిష్కరించాలని ఇటీవల ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబును కోరామని బాధితులు తెలిపారు. ఎగువ నుంచి ముంపు నీరు దిగువకు వెళ్లకుండా కొందరు అడ్డుకుంటున్నారని, నీటి నిల్వతో దోమలతోపాటు విషసర్పాలు సంచరిస్తున్నాయని భయాందోళన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శి రామరాజును వివరణకోరగా ముంపునీరు బయటకు తరలించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

- న్యూస్‌టుడే, తాళ్లరేవు



ఇళ్ల చుట్టూ చేరిన వర్షం నీరు

ఆహ్లాదం.. పచ్చధనం

పచ్చని తీగలు అల్లుకుని పందిరి వేశాయి. లోపలికి వెళితే చల్లటి ఆహ్లాదం. రేకులతో నిర్మించిన చెత్త నుంచి సంపదకేంద్రం రూపురేఖలే మారాయి. పదేళ్ల కిందట రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రమిదీ. అప్పటి నిర్వాహకులు ఎంతో శ్రద్ధగా రాజమహేంద్రవరం నుంచి తీగలు తెచ్చి కేంద్రం చుట్టూ నాటడంతో షెడ్డు మొత్తం అల్లుకుని నేడు పచ్చదనాన్ని పంచుతోంది.

- న్యూస్‌టుడే, కిర్లంపూడి



బూరుగుపూడిలో సంపదకేంద్రం



నీటితో కళకళలాడుతున్న జలాశయం



పచ్చని పైరుతో చేను ఇలా..

ఏలేరు జలం.. మెట్ట సస్యశ్యామలం

● ప్రాజెక్టును జాతికి అంకితం చేసి 33 ఏళ్లు పూర్తి


ఏలేశ్వరం, న్యూస్‌టుడే: ఒకప్పుడు మెట్టలో ఏటా అనావృష్టే. జడేరు, మడేరు తదితర వాగుల ద్వారా వచ్చే నీరే ఆదరువు. నాడు ఎగువ నుంచి అడ్డు అదుపు లేకుండా వచ్చే వరదతో మెట్ట ప్రాంతం పంటలు తుడిచి పెట్టుకుపోయేవి. వ్యవసాయ క్షేత్రాలు, జనావాసాలు ముంపు బారినపడేవి. ఈ సమస్యలకు పరిష్కారంగా ఏలేశ్వరంలో ఏలేరు ప్రాజెక్టు నిర్మాణానికి అంకురార్పణ జరిగింది. కొండల నడుమ రిజర్వాయర్ రూ.250 కోట్లతో 1980లో నిర్మాణం చేపట్టి పదేళ్లల్లో పూర్తి చేశారు. ఏలేరును సరిగ్గా 33 ఏళ్ల కిందట 1990, సెప్టెంబర్ 29న నాటి సీఎం నేదురుమల్లి జాతికి అంకితం చేశారు. కాలువలను ఆధునికీకరిస్తే పంటలకు నష్టం ఉండదు.

● ఏలేరు పూర్తి స్థాయి సామర్థ్యం	86.56 మీటర్లు (24.11 టీఎంసీలు)
● ప్రస్తుత నిల్వలు	85.62 మీటర్లు (22.20 టీఎంసీలు)
● ఆధారిత ఆయకట్టు	53 వేల ఎకరాలు
● ఏటా ఖరీఫ్, రబీకి సాగుకు నీరు	13 టీఎంసీలు
● విశాఖ ఉక్కు అవసరాలకు..	5 టీఎంసీలు
● విశాఖ వాసుల తాగునీటికి	2 టీఎంసీలు

ఆకాశమే హద్దుగా పర్యాటకుల కోలాహలం

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పండగల వేళ పర్యాటకుల రాకతో రామోజీ ఫిల్మ్‌సిటీ సందడిగా మారింది. దసరా, దీపావళి పండగలను పురస్కరించుకుని ఈ నెల 26న ప్రారంభమైన వేడుకల్లో నిత్యం ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఫిల్మ్‌సిటీ సందర్శనకు వచ్చి మ్యూజికల్ గ్లో గార్డెన్ అందాలను వీక్షిస్తూ ముగ్ధులవుతున్నారు. ఫిల్మీ స్ట్రీట్ విశేషాలు ఆబాలగోపాలాన్ని ఆకట్టుకుంటున్నాయి. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వేడుకల్లో పాలుపంచుకుంటూ చిన్నా, పెద్ద ఉల్లాసంగా గడుపుతున్నారు.

రామోజీ ఫిల్మ్‌సిటీలో సందడే సందడి



RAMOJI FILM CITY



సరదాసరదా కార్యక్రమాలు, వినోదం పంచే ఏర్పాట్లు ప్రతి ఒక్కరినీ ఆనందతీరాలకు చేర్చుతున్నాయి. లైవ్ షోలు మధురానుభూతిని పంచుతున్నాయి. సాయంత్రం వేళల్లో సంతోషాలను ఆస్వాదించాలనుకునే పర్యాటకులు మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి వచ్చి ఆనందిస్తున్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీని సరికొత్త విద్యుద్దీప కాంతుల్లో కళ్లారా వీక్షించి మధుర జ్ఞాపకాలను పదిలం చేసుకుంటున్నారు. స్టూడియో టూర్‌తో ఫిల్మ్‌సిటీని చుట్టేస్తూ సినీజగత్తులో విహారాన్ని ఆస్వాదిస్తున్నారు. రాజసం ఉట్టిపడేలా సాగే కార్నివాల్ పరేడ్, సంభ్రమాశ్చర్యాలను కళ్లముందుకు తెచ్చే మోషన్ క్యాప్చర్, వర్చువల్ షూట్ ఇలా.. అనుక్షణం ఆనంద వీక్షణాలతో పండగల వేళ చిన్నాపెద్దా ఆనందిస్తున్నారు. ఇంకెందుకు ఆలస్యం.. మీరూ రామోజీ ఫిల్మ్‌సిటీ సంబరాల్లో పాలుపంచుకోవచ్చు పదండి.



> రవాణా సౌకర్యం.. రామోజీ ఫిల్మ్‌సిటీలో పండగ సంబరాలకు విచ్చేసే పర్యాటకులకు హైదరాబాద్ నగరంలోని వివిధ ఎంపిక చేసిన ప్రాంతాల నుంచి పికప్, డ్రాపింగ్ సౌకర్యం కల్పిస్తున్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా వేడుకలను ఆస్వాదించేందుకు వచ్చే వారికి ఇది ఎంతగానో దోహదపడుతుంది.

మరిన్ని వివరాలకు..
www.ramojifilmcity.com ఫోన్ నంబర్ 76598 76598ను సంప్రదించవచ్చు.



వీధి.. సౌర సొబగుల నిధి

కిర్లంపూడి: కేంద్ర ప్రభుత్వం సోలార్ వ్యవస్థకు ప్రాధాన్యమిస్తోంది.. జాతీయ రహదారి (ఎన్‌హెచ్)పై విద్యుత్తును ఆదా చేసేందుకు సౌర పలకలతో స్వయం ప్రకాశిత విద్యుత్తు దీపాలు వెలిగేలా చర్యలకు శ్రీకారం చుట్టింది. సోమవరం- కృష్ణవరం గ్రామాల మధ్య సోలార్ ప్యానల్ పనిచేసేలా విభాగినిపై విద్యుత్తు స్తంభాలను ఏర్పాటుచేశారు. ఒక్కొక్క స్తంభానికి ఒక ప్యానల్ ఏర్పాటుచేసి రెండు బ్యాటరీలను అమర్చి యూపీఎస్‌కు అనుసంధానం చేశారు. సెన్సార్ విధానం ద్వారా సాయంత్రం 6 నుంచి ఉదయం 6 గంటల వరకు దీపాలు వెలిగేలా అమర్చారు. వర్షాకాలంలో వీటి పనితీరు బాగుంటే దేశవ్యాప్తంగా అమలు చేయనున్నారని ఎన్‌హెచ్ నిర్వహణ అధికారి మధుబాబు తెలిపారు.

ముగ్గురు ఇంటి దొంగల అరెస్టు

రూ.24.99 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం

మసీదుసెంటర్ (కాకినాడ): ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు అంతర్ జిల్లా దొంగలను అరెస్ట్‌చేసి వారి నుంచి రూ.24.99 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. 277 గ్రాముల బంగారం, 6 కేజీల వెండి ఆభరణాలను శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ప్రదర్శించి వివరాలు వెల్లడించారు. ఈ ఏడాదిలో జిల్లాలోని ఇంద్రపాలెం, పెదపూడి, తూర్పుగోదావరి జిల్లా బొమ్మూరు, రాజానగరం పోలీసుస్టేషన్ల పరిధిలో నాలుగు ఇళ్లలో చోరీలకు పాల్పడిన ముగ్గురిని అరెస్టు చేసినట్లు వివరించారు. ఆయా కేసుల్లో కాకినాడ రామకృష్ణారావు పేటలో ఉంటున్న ఏలూరు జిల్లా వంగాయగూడెం గాంధీకాలనీకి చెందిన ఇసుకలేటి మోజెస్ (30) ఏ1, రాజమహేంద్రవరం గణేష్‌నగర్‌కి చెందిన ఇసుకలేటి గాంధీ (41) ఏ2, రాజేంద్రనగర్‌కి చెందిన తిపర్తి పురుషోత్తమ రామ్‌కుమార్ (32) ఏ3 ప్రధాన నిందితులుగా ఉన్నారని చెప్పారు. వీరిని శనివారం రామకృష్ణారావు పేటలోని మోజెస్ ఇంటిలో అరెస్టు చేసి చోరీ సొత్తుతో పాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రధాన నిందితులు, పాత నేరస్థులైన లైన మోజెస్, గాంధీ వరసకు అన్నదమ్ములని, కాకినాడ, ఏలూరు జిల్లాల్లో రాత్రివేళల్లో తాళాలు వేసి ఉన్న ఇళ్లను ఎంచుకుని దొంగతనాలు చేస్తారని చెప్పారు. సొత్తును గాంధీకి బావ అయిన రామ్‌కుమార్ ద్వారా గుర్తుతెలియని వ్యక్తులకు విక్రయించి ఆ సొమ్ముతో జల్సాలు చేస్తారని వెల్లడించారు. చోరీ సొత్తు స్వాధీనంలో కృషిచేసిన ఏఎస్పీ ఎంజేవీ భాస్కరరావు, డీఎస్పీ రఘువీర్ విష్ణు, ఎస్బీ డీఎస్పీ శ్రీరామకోటేశ్వరరావు, క్రైం సీఐ వి.కృష్ణ, రూరల్ సీఐ డీఎస్ చైతన్యకృష్ణ, టూటౌన్ సీఐ ఎం.అప్పలనాయుడు, క్రైం ఎస్సై వినయ్‌ప్రతాప్, సిబ్బంది గోవిందరాజు, పుల్లయ్య, ధనరాజు, చిన్న, వర్మ, సత్యమూర్తి, మౌళి, నాయుడు, మొయిన్, ఐటీకోర్ సిబ్బంది ప్రసాద్, స్వామి తదితరులను ఎస్పీ అభినందించారు.



చోరీ సొత్తును పరిశీలిస్తున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

ముగిసిన సిమ్లా-24 సదస్సు

మసీదుసెంటర్ (కాకినాడ): వైద్య రంగంలో చోటుచేసుకుంటున్న ఆధునిక మార్పులు, ఫోరెన్సిక్ సైన్సు, సాంకేతిక నైపుణ్యంపై అవగాహన పెంపొందించుకోవడానికి సిమ్లా వైద్య సదస్సు దోహదపడిందని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వీసీ, డీఎంఈ, ఆర్ఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ డీఎస్‌వీఎల్ నరసింహం చెప్పారు. రంగరాయ వైద్య కళాశాలలో మూడు రోజుల పాటు నిర్వహించిన సౌత్ ఇండియా మెడికో లీగల్ అసోసియేషన్ (సిమ్లా) 20వ వార్షిక సదస్సు-2024 శనివారంతో ముగిసింది. ఫోరెన్సిక్ మెడిసిన్, టాక్సికాలజీ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ముగింపు సభలో డీఎంఈ డా.నరసింహం ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. సిమ్లా ఆర్గనైజింగ్ ఛైర్మన్ డా.పి.ఉమామహేశ్వరరావు, కార్యదర్శి డా.పి.ఫణికిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో సైంటిఫిక్ సెషన్స్, పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజంటేషన్, క్విజ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన వైద్యులు, వైద్య విద్యార్థులకు నిర్వాహకులు బహుమతులు అందించారు. ఆర్ఎంసీ ఫోరెన్సిక్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా.పి.ఫణికిరణ్, ఆర్ఎంసీ వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.విష్ణువర్ధన్, అబ్జర్వర్ డా.రంగారావు, వైద్య నిపుణులు, ప్రతినిధులు, వైద్య విద్యార్థులు హాజరయ్యారు.



సైంటిఫిక్ సెషన్స్‌లో మొదటి స్థానంలో నిలిచిన పీజీ విద్యార్థితో ముఖ్యఅతిథులు

(c) eenadu

కాకినాడ

రైతుబజార్‌లో నిన్నటి కూరగాయల ధరలు (కిలోకు)



గాంధీనగర్: టమాటా - 30, వంకాయలు - 24, 30, 56, బెండకాయలు - 26, పచ్చిమిర్చి - 28, 34, కాకరకాయ - 34, బీర - 25, 35, క్యాబేజీ - 34, క్యారెట్ - 36, 40, దొండకాయలు - 36, బంగాళాదుంపలు - 30, 36, ఉల్లి - 47, 52, 56, గోరుచిక్కుళ్లు - 28, దోసకాయలు - 34, ఆనబకాయ - 25, 30, పొట్లకాయ - 18, 20, అరటికాయ - 6, 7, చిక్కుళ్లు - 44, 76, చేమదుంపలు - 40, 48, మునగకాడలు - 10, 14, బీట్‌రూట్ - 30, కీరదోస - 28, బీన్స్‌కాయలు - 80, అల్లం - 50, క్యాప్సికం - 60, బొబ్బర్లు - 50, చిలగడదుంపలు - 56, మామిడికాయ - 15, 18, నిమ్మకాయలు (డజన్) - 36, 54.

సినిమాలు గాంధీనగర్: ఆనంద్ సినిమాస్ 4 స్క్రీన్ - దేవర పార్ట్ 1, సత్య సుందరం, 35, దేవీ మల్టీప్లెక్స్ 4 స్క్రీన్ - దేవర పార్ట్ 1, సత్యం సుందరం, 35, లక్ష్మీ - దేవర పార్ట్ 1, సత్యగౌరి - దేవర పార్ట్ 1, తిరుమల - దేవర పార్ట్ 1, సిఅండ్‌సీ 1 - దేవర పార్ట్ 1, సీఅండ్‌సీ 2 - దేవర పార్ట్ 1, శ్రీప్రియ - దేవర పార్ట్ 1, పద్మప్రియ - దేవర పార్ట్ 1, సూర్య 1 (వాకలపూడి) - దేవర పార్ట్ 1, సూర్య 2 - దేవర పార్ట్ 1, శ్రీశ్రీనివాసా (వేళంగి) - దేవర పార్ట్ 1.

పంచాయతీ స్థలాన్ని కాపాడండి

కాకినాడ కలెక్టరేట్: తాళ్లరేవు మండలం చిన్నగోవలంకలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడాలని సర్పంచి కోరుకొండ సింహాద్రమ్మ కోరారు. శనివారం ఆర్డీవో కార్యాలయంలో పరిపాలనాధికారి త్రినాథ రావుకు వినతిపత్రం అందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా


తీవ్ర దుర్గంధం వ్యాపిస్తోంది..



సమస్య: పోస్టల్‌కాలనీ క్రిస్టియన్ కమ్యూనిటీ హాలు సమీపంలోని రహదారిలో సెప్టిక్ క్లీనింగ్ వాహనాలను వరుసగా నిలుపుతున్నారు. దీనికి ఆ రహదారిలో ఎక్కువ మంది మూత్ర విసర్జన చేయడం, వ్యర్థాలు పేరుకుపోవడంతో తీవ్ర దుర్గంధం వ్యాపిస్తోంది. **- స్థానికులు, పోస్టల్‌కాలనీ**

సమాధానం: సిబ్బందిని పంపించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. **- డా.పృథ్వీచరణ్, ఎంహెచ్ఓ, నగరపాలక సంస్థ**

వెలగని వీధి దీపం



సమస్య: కాకినాడ రేచర్లపేట పచ్చిపాలవారివీధిలో దీపం కొన్ని రోజులుగా వెలగడం లేదు. రాత్రి చీకటి కారణంగా రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోంది. **- సంతోష్, రేచర్లపేట**

సమాధానం: ఆ ప్రాంతంలో వీధి దీపం వెంటనే వెలిగిస్తాం. **- సాంబశివరావు, ఏఈ, నగరపాలకసంస్థ**

– న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

సంప్రదించాల్సిన ఫోన్ నంబరు: 91548 46719

నాసిరకం పనులు.. ఆడేదెలా ఆటలు..?

వర్షాలకు కారుతున్న పైకప్పు ● రూ.40 లక్షల సీఎస్ఆర్ నిధులతో ఆధునికీకరణ చేసినా ఫలితం శూన్యం

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ప్రాంగణంలోని ఇండోర్ స్టేడియం నాసిరకం పనులతో ప్రస్తుత వర్షాలకు చెరువులా మారుతోంది. బ్యాడ్మింటన్ కోర్టులోని పలుచోట వర్షపునీరు పడడడంతో క్రీడాకారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గతేడాది ఇండోర్ కోర్టుకు రేకులతో వేసిన రూఫ్ సరిగా నిర్మించకపోవడంతో వర్షపు కురిసినప్పుడల్లా కోర్టులోని పలుచోట్ల లీకవుతూ చిత్తడిగా మారుతోంది. మ్యాట్ తడిసి పాడవుతోంది. స్టేడియం నిర్వాహకులు మ్యాట్ తడిసిపోకుండా.. పాడవ్వకుండా వర్షం కురిసే సమయాల్లో కోర్టులో పలుచోట్ల ప్లాస్టిక్ డబ్బాలు పెట్టి కాలం వెళ్లదీస్తున్నారు. రూ.40 లక్షలతో ఆధునికీకరణ పనులు చేపట్టిన కొన్ని నెలలకే పైకప్పు కారడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పనులు చేసే సమయంలోనే రూఫ్‌కి సంబంధించిన రేకులు సరిగా అమర్చకపోవడం, నాసిరకం పనులు చేయడంతోనే ఈ పరిస్థితి నెలకొందని చెబుతున్నారు.



చిల్లులు పడిన ఇండోర్ స్టేడియం



ఇండోర్ కోర్టులో నీటిని ఆపేందుకు ప్లాస్టిక్ డబ్బా

స్థానిక డీఎస్ఏలో 2005లో ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టు నిర్మించారు. కోర్టుకు సిమెంట్ రేకులతో రూఫ్, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో సీలింగ్ కూడా ఉండేది. 2020 తరువాత రూఫ్ నుంచి గోడల చివర వర్షపునీరు కారుతోందని డీఎస్ఏ అధికారులు కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. దాంతో 2022లో అప్పటి కలెక్టర్ హరికిరణ్, ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టు ఆధునికీకరణకు ఓఎన్‌జీసీ సీఎస్ఆర్ నిధుల నుంచి రూ.40 లక్షలు మంజూరుచేశారు. పనులను టెండర్ ద్వారా గుత్తేదారుకి అప్పగించారు. స్మార్ట్‌సిటీ ఇంజినీరింగ్ అధికారులు పనులను పర్యవేక్షించారు. రేకులతో రూఫ్, తలుపులు, లైటింగ్, గోడలకు రంగులు వేయడం పనులు పూర్తిచేసి 2023 ఏప్రిల్‌లో అందుబాటులోకి తీసుకొచ్చారు. అనంతరం నెలకు రూ.1,53,000 అద్దె చెల్లించేలా టెండర్ల ద్వారా ఇండోర్ హాల్‌ను దవులూరి నూకాలరావుకు అప్పగించారు.

వర్షం కురిస్తే..

మొదటి నాలుగు నెలలు ఎండాకాలం కావడంతో ఎలాంటి సమస్య రాలేదు. వర్షాకాలం రాగానే స్టేడియానికి సంబంధించిన లోపాలు బయటపడ్డాయి. ఆధునికీకరణ చేసి ఆరు నెలలు పూర్తికాకుండానే పైకప్పు నుంచి ధారలు కోర్టులో పడుతున్నాయి. గత ఏడాది చివరిలో అధికారులు ఈ విషయాన్ని గుత్తేదారు దృష్టికి తీసుకెళ్లగా తూతూమంత్రంగా చిన్న మరమ్మతులు చేశారు. తాత్కాలికంగా చేసిన నాసిరకం పనులు ప్రస్తుత వర్షాలకు వాస్తవాలను వెలుగులోకి తీసుకొస్తున్నాయి.

రోజూ సాధన..

రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో 200 మంది వరకూ పిల్లలు, పెద్దలు సాధన చేస్తుంటారు. ఇండోర్‌లోని నాలుగు కోర్టుల్లో చినుకులు నేరుగా పడుతున్నాయి. అలాగే కోర్టు చుట్టూ ఉన్న టేకు చెక్క సైతం నానిపోయి పాడైపోతోంది. తడిసిన కోర్టుల్లో క్రీడాకారులు జారిపడుతుతున్నారు. ఈ కారణంగా క్రీడాకారులు సాధనకు ఆసక్తి చూపడం లేదు.



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న కమిషనర్ భావన

ఇంధన వనరుల పొదుపునకు సైకిళ్లు ఉపయోగించండి

కాకినాడ కలెక్టరేట్: స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగరంలో ఏర్పాటుచేసిన సైకిల్ ట్రాక్‌లను ఉపయోగించాలని నగరపాలక సంస్థ కమిషనర్ భావన సూచించారు. శనివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా నగరంలో సైక్లాథాన్ ర్యాలీని వివేకానంద పార్కు వద్ద ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ కాకినాడకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. మొక్కలు నాటడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు. ఇంధన వనరుల సంరక్షణకు సైకిళ్లను ఉపయోగించాలన్నారు. వచ్చే నెల 2 వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ర్యాలీ జేఎన్‌టీయూకే వరకు సాగింది. దాదాపు 200 మంది యువత, విద్యార్థులు ర్యాలీలో భాగస్వాములయ్యారు. కార్యక్రమంలో ఎంహెచ్‌వో డి.పృథ్వీచరణ్, శానిటరీ సూపర్‌వైజర్లు రాంబాబు, నాయుడు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారతావనికి కృషి



మొక్క నాటుతున్న విద్యార్థులు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్వచ్ఛ, పరిశుభ్ర భారతావనికి కృషిచేయాలని జిల్లా క్షేత్ర ప్రచార అధికారి కందాళ శ్రీరామమూర్తి పిలుపు నిచ్చారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఐడియల్ ఇంజినీరింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖకు చెందిన బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు ఆప్రాన్ల పంపిణీ, స్వచ్ఛభారత్‌పై విద్యార్థులకు పోటీలు, అమ్మ పేరిట మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజల భాగస్వామ్యంతో కార్యాలయాలు, గ్రామాలు, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం విద్యార్థుల వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. స్వచ్ఛతను జీవన విధానంగా మార్చుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డీఎల్‌డీవో వెంకటరెడ్డి, కృష్ణంరాజు, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

30న కలెక్టరేట్ వద్ద ధర్నా

గాంధీనగర్: ప్రభుత్వ శాఖల్లో ఏళ్ల తరబడి సేవలందిస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను, కార్మికులందరినీ సర్వీసు ప్రాతిపదికన పర్మినెంట్ చేయాలని సీఐటీయూ నగర కన్వీనర్ ఎం.వెంకటరమణ, కోకన్వీనర్ పలివెల వీరబాబు శనివారం కోరారు. వివిధ విభాగాల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్నవారికి సక్రమంగా, సకాలంలో వేతనాలు రాకపోయినా, పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచకపోయినా బాధ్యతతో సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. ఆయా ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిసామమని, జయప్రదం చేయాలని కోరారు.

సొంతింటితోనే గౌరవం..

కాకినాడ కలెక్టరేట్: ప్రతీ ఒక్కరికి సొంత ఇల్లు ఉండాలని, అప్పుడే జీవితం ఆనందంగా, గౌరవంగా సాగుతుందని ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. శనివారం స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ కార్యాలయంలో మన ఇల్లు - మన గౌరవం కార్యక్రమంలో గృహ నిర్మాణ లబ్ధిదారులకు పథకంపై అవగాహన కల్పించారు. గతంలో ఇచ్చిన స్థలాల్లో లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకోవాలని, ఒక్కో ఇంటికి రూ.1.80 లక్షల చొప్పున ప్రభుత్వం మంజూరు చేసిందని చెప్పారు. మహిళా లబ్ధిదారులకు బ్యాంకు లింకేజీ ద్వారా ఒక్కొక్కరికి రూ.35 వేల చొప్పున ఇస్తారని, దీని ద్వారా ఒక్కో యూనిట్‌కు రూ.2.15 లక్షలు సమకూరుతున్నాయని, మిగతా మొత్తాన్ని లబ్ధిదారులు సమకూర్చుకుని నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ భావన మాట్లాడుతూ పీఎంఏవై-1.0లో మంజూరైన ఇళ్లను వచ్చే మార్చిలోగా నిర్మించకపోతే నిధులు వెనక్కిమళ్లుతాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం పీఎంఏవై-2.0 పథకాన్ని తీసుకువచ్చిందని, దీని ద్వారా సొంత స్థలాలు ఉన్నవారికి యూనిట్లు మంజూరుచేస్తారని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు బ్యాంకు లింకేజీ చెక్కు అందించారు. సమావేశంలో జిల్లా గృహనిర్మాణ అధికారి ఎన్వీవీ సత్యనారాయణ, కార్యనిర్వాహక ఇంజినీర్ వై.శ్రీనివాస్, డీఈ కె.సత్యనారాయణరెడ్డి, మెప్మా పీడీ టి.ప్రియంవద, టీపీఆర్వో శ్రీను తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే కొండబాబు, కమిషనర్ భావన

కుక్క కరిస్తే ఏఆర్‌వీ తీసుకోవాలి..



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సూపరింటెండెంట్ డా.లావణ్యకుమారి

మసీదుసెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ర్యాబిస్ అనేది ప్రాణాంతకమైనందని, ఎవరికైనా కుక్కకరిస్తే తప్పకుండా ఏఆర్‌వీ సూది మందు వేయించుకోవాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్యకుమారి సూచించారు. జీజీహెచ్ ఎస్పీఎం విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ర్యాబిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ర్యాబిస్ టీకాలు జీజీహెచ్, సీహెచ్‌సీలతో పాటు ప్రధాన ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. కుక్క కరిచిన వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కుక్క కరవకుండా, కరిస్తే తీసుకోవాల్సిన నివారణ చర్యలు, చికిత్స, తీసుకోవాల్సిన ఆహారం తదితర అంశాలపై సందేహాలు నివృత్తిచేసి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జీజీహెచ్ పూర్వ ఆర్ఎంవో డా.యు.సుధీర్, మెడిసిన్ విభాగం హెచ్‌వోడీ డా.సుజాత, ఆర్ఎంసీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.సౌమ్య, హెల్త్ ఇన్‌స్పెక్టర్ సువర్ణరాజు, నర్సింగ్ సిబ్బంది, నర్సింగ్ విద్యార్థినులు, కమ్యూనిటీ మెడిసిన్ విభాగం వైద్య నిపుణులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై విద్యార్థులకు సూచనలు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: చరవాణి పగిలిపోకుండా స్క్రీన్‌గార్డ్, పౌచ్‌లు వేయిస్తామని, అలాగే బైక్ నడిపేటపుడు జరిగే ప్రమాదాల్లో తల పగలకుండా హెల్మెట్ ధరించాలని కాకినాడ ట్రాఫిక్-1, 2 సీఐలు ఎన్.రమేష్, డి.రామారావు కోరారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించాలనే ఉద్దేశంతో సంజీవ్ డిగ్రీ కళాశాల్లో ఏర్పాటుచేసిన సదస్సులో విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై వారు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, ట్రాఫిక్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐలు రమేష్, రామారావు తదితరులు

రంగులద్దుతూ.. అందంగా తీర్చిదిద్దుతూ..



స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడానికి నగరపాలక సంస్థ అధికారులు రంగంలోకి దిగారు. సంపూర్ణ స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా వంతెన గోడలకు వినూత్న రంగులు అద్దుతున్నారు. ఆహ్లాదం కలిగించే చిత్రాలకు ప్రాణం పోస్తున్నారు. జగన్నాథపురంలోని ఎన్టీఆర్ వారధిని చూడముచ్చటగా తయారుచేస్తున్నారు. అక్టోబరు 2 వరకు నిర్వహించే స్వచ్ఛత కార్యక్రమాల్లో నగరంలోని వంతెనలు, కూడళ్లు, గోడలకు రంగులద్ది.. బొమ్మలు గీసి ఆకర్షణీయంగా మార్చనున్నారు. **- న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్**

మహిళా సాధికారతకు మరింత కృషి



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, సమాజంలో మహిళా సాధికారతకు ఆలిండియా ఉమెన్స్ కాన్ఫరెన్స్ చేస్తున్న కృషి అభినందనీయమని నగరపాలక సంస్థ కమిషనర్ భావన అన్నారు. శనివారం నగరంలోని సాలిపేట వెంకీ రెసిడెన్సీలో సౌత్ జోన్ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడారు. అతిథిగా శిక్షణ కలెక్టర్ హెచ్ఎస్.భావన, ప్రత్యేక అతిథిగా కాకినాడ బ్రహ్మకుమారీ ఇన్‌ఛార్జి రజనీ బెహెన్, ఏఐడబ్ల్యూసీ జాతీయ అధ్యక్షురాలు కల్యాణిరాజ్, కార్యదర్శి మంజుకాక్ హాజరయ్యారు. సదస్సులో ఏపీ, తెలంగాణ, తమిళనాడు, పాండిచ్చేరి సభ్యులు పాల్గొన్నారు. రాష్ట్రాల వారీగా చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. కాకినాడ అధ్యక్షురాలు పి.చిరంజీవినికుమారి, ప్రతినిధులు భరతలక్ష్మి, ఎన్.భానుమతి, పద్మజావాణి, ఉష, పెండెం శ్రీదేవి పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, గాంధీనగర్**

30న రాష్ట్రస్థాయి సైన్స్ ఉపాధ్యాయుల శిక్షణ

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ శాస్త్ర, సాంకేతిక మండలి, పాఠశాల విద్యా శాఖ, జేఎన్‌టీయూ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం జరిగే రాష్ట్రస్థాయి సైన్స్ ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని జయప్రదం చేయాలని డీఈవో పి.రమేష్ పిలుపునిచ్చారు. దీనికి సంబంధించి వాట్సాప్ ప్రచార సందేశం, గోడపత్రికలను శుక్రవారం ఆయన తన కార్యాలయంలో ఆవిష్కరించారు. 'సైన్స్‌లో నూతన పోకడలు' అంశంపై శిక్షణ ఉంటుందన్నారు. సైన్స్ విద్యలో నూతన కృత్రిమ మేధస్సును ఉపయోగించడం, ప్రాజెక్టు ఆధారిత అభ్యాసం, పరిశోధన పద్ధతి, సైన్స్ బోధనలో యాప్స్ ఆవశ్యకత అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస వినీల్, ఏఎంవో వెంకట్రామిరెడ్డి, డీసీఈబీ కార్యదర్శి వెంకట్రావు, జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు



గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న డీఈవో రమేష్, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస వినీల్ తదితరులు

Wanted
Receptionist -(F)
Evening shift 4-10 pm having computer knowledge
Nursing Staff -2
(GNM/ANM) shift duties
Salary negotiable. (depends on experience and pleasing attitude). Call / Whats App 88860 66888 your resume.
Sri Laasya Hospital
Gandhinagar,Kakinada.

సీఎం హామీపై హర్షం

కాకినాడ నగరం: రాష్ట్రంలో అన్ని క్రైస్తవ ప్రార్థన మందిరాల రక్షణకు ప్రత్యేక చట్టం తెస్తామని ఇటీవల సీఎం చంద్రబాబు ప్రకటించడంపై క్రైస్తవ సంఘాల నేతలు హర్షం ప్రకటించారు. దుమ్ములపేట విక్టరీ రివైవల్ సెంటర్‌లో శనివారం జరిగిన నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ కాకినాడ నగర కమిటీ సమావేశానికి నగర కౌన్సిల్ అధ్యక్షుడు పి.రత్నబాబు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు పాస్టర్ మోసా అబ్రహం మాట్లాడారు. సీఎం ప్రకటన ఊరటనిచ్చిందన్నారు. గత ప్రభుత్వంలో ఎలాంటి ప్రయోజనం కలగలేదన్నారు. కౌన్సిల్ నగర ఉపాధ్యక్షుడు మోజెస్‌కుమార్, కౌన్సిల్ చిల్డ్రన్ విభాగం అధ్యక్షుడు కాసరపు సింహాద్రి, ఎస్సీ విభాగం అధ్యక్షుడు టీఎస్‌రాజు, కౌన్సిల్ ప్రతినిధులు వనమాడి సుందర్, విజయ్‌కుమార్, సామ్యూల్, స్టాన్లీ పాల్గొన్నారు.

ప్రకటన

దివి. 25-08-2024 సం.రం. తేదీన ఈనాడు దినపత్రిక కాకినాడ ఎడిషన్ లో శ్రీ వి.వి. కేశవ రమణారావు, అడ్వకేట్, కాకినాడ ద్వారా వారి క్లయింట్లు బెంగళూరు కాపురస్థులు **1 చెరుకూరి కామాక్షి** W/o వినాయకరావు **2. చెరుకూరి శివ దేవి** D/o వినాయకరావు **3. చెరుకూరి కృష్ణ చైతన్య** S/o వినాయకరావు లు వారి సంజాయిషిపై ఇచ్చిన ప్రకటన అవాస్తవాలతో కూడి పున్నదని మా క్లయింట్లు **1. తుమ్మల బుల్లియ్య** S/o రామస్వామి **2 పిన్నం వెంకట సుబ్బారావు** S/o బ్రహ్మం **3. పిన్నం పద్మావతి** W/o వెంకట సుబ్బారావు గార్లు తెలియచేయుచున్నారు. మా క్లయింట్లు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం సదరు పత్రికా ప్రకటనలోని షెడ్యూల్ ఆస్తికి చెరుకూరి కామాక్షి వగైరాలు సంపూర్ణ హక్కుదారులు అను మాట అవాస్తవం. దావా **O.S. 63/2008** లో వీరు ప్రతివాదులుగా వుండి వేరే షెడ్యూల్ ఆస్తులను ఉదహరించి హక్కులను క్లెయిం చేసియున్నారు. వారు జారీ చేసిన ప్రకటనలో ఉదహరించిన ఆస్తికి సదరు వ్యక్తులు హక్కుదారులని సదరు దావాలో చెప్పబడలేదు. వారు వారి హక్కులను నిరూపించుకొనవలెను. సృష్టించిన కాగితములతో, అబద్ధపు సంగతులతో మా క్లయింట్లు దావా చేసినారని చెప్పుట అవాస్తవము. చెరుకూరి కామాక్షి వగైరాలు జారీ చేసిన పత్రికా ప్రకటన మా క్లయింట్లకు సంఘంలో తీవ్రమైన పరువు నష్టం కలిగించినది. మా క్లయింట్లు తీవ్రమైన మనస్తాపానికి గురి అయ్యారు. ప్రకటనలో చెప్పబడిన ఆస్తికి మా క్లయింట్లకు అమ్మినవారు, వారి ద్వారా మా క్లయింట్లు హక్కుదారులని తెలియచేడమైనది. సదరు ఆస్తిని అబద్ధపు సంగతులతో అన్యాక్రాంతం చేసే అవసరం మా క్లయింట్లకు లేదు. ప్రజానీకాన్ని హెచ్చరించే హక్కు చెరుకూరి కామాక్షి వగైరాలకు లేదు అని మా క్లయింట్లు తెలియచేయుచున్నారు. దావాలో వారు చేసిన వాదనలను, తీర్పు సంగతులను సరిగా చదువుకొనవలెను. వ్యక్తిగతముగా సరైన సమాధానం పంపుటకు సదరు వ్యక్తులు వారి పూర్తి చిరునామాలను ఇవ్వవలసినదిగా మా క్లయింట్లు కోరుచున్నారు.

జ్యోతుల ఆర్. వి. ఎస్. వి. సాగర్
అడ్వకేట్, కాకినాడ,
ఫోన్: 9949228605
కాకినాడ
ది.28-9-2024

హక్కులపై అవగాహన పెంచుకోవాలి



భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రతినిధులు

సాంబమూర్తినగర్ (కాకినాడ), న్యూస్‌టుడే: చట్టాలు, హక్కులపై అవగాహన పెంచుకోవాలని మహిళా పోలీస్‌స్టేషన్ ఎస్సై లక్ష్మీకాంతం విద్యార్థినులకు సూచించారు. భగత్‌సింగ్ జయంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జగన్నాథపురంలోని అన్నవరం సత్యవతీదేవి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపల్ సి.హెచ్.మూర్తిరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లక్ష్మీకాంతం మాట్లాడారు. విద్యార్థినులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగాసూరిబాబు మాట్లాడుతూ దేశంలో మహిళలకు రక్షణ కల్పించాలని, విద్య, ఉద్యోగాల్లో సమాన అవకాశం కల్పించాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు సౌశీల్య, ఎండీ షయబ్‌బీబీ, రామషేషు, సౌజన్య, సత్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా వాక్‌థాన్

మసీదు సెంటర్ (కాకినాడ): ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా కాకినాడ అపోలో ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆసుపత్రి నుంచి వివేకానంద పార్కు వరకు శనివారం వాకథాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా హృదయాకారంలోని గాలిబూరలు వదిలి వైద్యులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. గుండెను పదిలంగా ఎలా ఉంచుకోవాలో వైద్య నిపుణులు అవగాహన కల్పించారు. అపోలో కాకినాడ యూనిట్ హెడ్ రమణ రూ.10 వేల విలువైన గుండె సంబంధిత వైద్య పరీక్షలను రూ.1999కే చేస్తున్నామని, వచ్చే నెల 5 వరకు అవకాశం అందుబాటులో ఉంటుందన్నారు. గుండె వైద్య నిపుణులు డా.వెంకటేశ్వరరావు, డా.సజిత్ కిషన్, ఆసుపత్రి డిప్యూటీ జనరల్ మేనేజర్ జీవీఆర్ మూర్తి, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



వాక్‌థాన్‌ను ప్రారంభిస్తున్న అపోలో వైద్యులు

సదస్సుతో పోటీతత్వం పెంపొందుతుంది



ముగింపు సభలో మాట్లాడుతున్న ఎన్ఐటీ వరంగల్ ప్రొఫెసర్ మధుసూదనరెడ్డి

గాంధీనగర్: సాంకేతిక యుగంలో విద్యార్థులు మెరుగైన ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలంటే అధ్యాపకులు బోధనలో వినూత్న పద్ధతులు పాటించాలని ఎన్ఐటీ వరంగల్ ప్రొఫెసర్ మధుసూదనరెడ్డి అన్నారు. జేఎన్‌టీయూకే యూసీఈకే మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం సెమినార్ హాల్లో ఏఐసీటీఈ ప్రాయోజితంతో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో అడ్వాన్సెస్ ఇన్ మెటీరియల్స్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెసెస్ అంశంపై మూడు రోజుల పాటు జరిగిన వర్క్‌షాప్ శనివారంతో ముగిసింది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన మధుసూదనరెడ్డి మాట్లాడుతూ క్షిపణులు, రక్షణ విభాగం, నానో టెక్నాలజీ, ఏరోస్పేస్ తదితర రంగాల్లో సామగ్రిని ఎలా వినియోగిస్తున్నారో వివరించారు. వైస్ ప్రిన్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఎం.స్వరూపరాణి, మరో వైస్ ప్రిన్సిపల్ అకడమిక్స్ జి.వి.ఎస్.ఆర్.దీక్షితులు మాట్లాడారు. అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్లు, ఎంటెక్ విద్యార్థులకు అతిథులు సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో వరంగల్ ఎన్ఐటీ ప్రొఫెసర్లు ఎన్.కిషోర్‌బాబు, మహేష్‌కుమార్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డి.లింగరాజు, కోఆర్డినేటర్లు, డైరక్టర్లు, విభాగాధిపతులు, రీసోర్స్‌పర్సన్‌లు, జేఎన్‌టీయూకే అనుబంధ కళాశాలల అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇద్దరు దొంగల అరెస్టు

20 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

మసీదుసెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాల చోరీ కేసుల్లో ఇద్దరు నిందితులను అరెస్ట్‌చేసి 20 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ కేసుల్లో ఏ1 కాకినాడ రాగంపేటకి చెందిన కడగాల ఏసు (19), ఏ2గా కొయ్యవారివీధికి చెందిన గొర్రెల దుర్గాప్రసాద్ (24)ని గుర్తించామని చెప్పారు. కాకినాడ నగర, గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లు, దుకాణాల ముందు నిలిపిన, తాళాలు వేసిన మోటార్ సైకిళ్లను మారు తాళాల సాయంతో ఎత్తుకెళ్లడం, వైర్లు కలిపి స్టార్ట్ చేయడంలో ఏసు నిపుణుడని, దుర్గాప్రసాద్ వాటిని విక్రయించి ఆ డబ్బుతో జల్సా చేసేవారని పేర్కొన్నారు. వీరిద్దరినీ శనివారం అరెస్ట్ చేసి, బైకులను స్వాధీనం చేసుకున్నామన్నారు. కాకినాడ వన్‌టౌన్, టూటౌన్, త్రీటౌన్, పోర్టు, సర్పవరం, కరప పోలీసుస్టేషన్ల పరిధిలో ఆయా బైకులు చోరీకి గురయ్యాయని చెప్పారు. కాకినాడ క్రైం సీఐ, రూరల్ సీఐలతో ప్రత్యేక బృందాల్ని ఏర్పాటు చేసి సీసీ ఫుటేజ్ ఆధారంగా దొంగలను అరెస్ట్ చేశామని ఎస్పీ వివరించారు.

వీధివీధినా.. ఇదే యాతన



సిద్ధార్థనగర్ రోడ్ నంబరు5, 9లో ఇరువైపులా పిచ్చిమొక్కలు

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: ఆకర్షణీయ నగరం కాకినాడలో పలుచోట్ల సమస్యలు రాజ్యమేలుతున్నాయి. రహదారులు, ఖాళీ స్థలాలు అధ్వానంగా మారుతున్నాయి. మూడో డివిజన్ గొడారిగుంట నుంచి నగర శివారు శశికాంత్‌నగర్ వరకు కాలనీ రహదారులు, ఖాళీ స్థలాలు చిట్టడవులను తలపిస్తున్నాయి. ప్రధానంగా సిద్ధార్థనగర్, శశికాంత్‌నగర్, ఆర్ఆర్ నగర్, జయేంద్రనగర్, సురేష్ నగర్, వెంకటేశ్వరనగర్ తదితర ప్రాంతాల్లో రహదారులు పిచ్చిమొక్కలతో మూసుకుపోయాయి. కొన్నిచోట్ల మలుపుల వద్ద పిచ్చిమొక్కలు, తూటికాడలు ఏపుగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. సిద్ధార్థనగర్‌లోని ఓ ఉద్యాన స్థలం ఏళ్లుగా నిరుపయోగంగా మారింది. అందులో పిచ్చిమొక్కలు, ముళ్లపొదలు పెరగడంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. దీన్ని ఆసరాగా చేసుకుని ఆకతాయిలు పట్టపగలే మద్యం తాగి అల్లర్లకు దిగుతున్నారని స్థానికులు చెబుతున్నారు.



శశికాంత్‌నగర్‌లోని ఓ వీధిలో కాలువపై తూటికాడలు

విషసర్పాలతో బెంబేలు..

రహదారులకు ఇరువైపులా పిచ్చిమొక్కలు, తూటికాడలు పెరగడంతో అందులోకి విష సర్పాలు, కీటకాలు చేరుతున్నాయి. సాయంత్రం అయ్యేసరికి అవి రహదారులపైకి చేరుతున్నాయి. సిద్ధార్థనగర్, శశికాంత్‌నగర్, సురేష్‌నగర్ ప్రాంతాల్లో సర్పాలు ఇళ్లలోకి చొరబడుతున్నాయి. ఇటీవలి వర్షాలతో పాముల బెడద అధికమైందని వాపోతున్నారు. ఈ విషయాన్ని నగరపాలక సంస్థ అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా ప్రస్తుత వర్షాలతో రోడ్లకిరువైపులా పిచ్చిమొక్కలు పెరిగాయన్నారు. వీటిని సిబ్బందితో వెంటనే తొలగించే చర్యలు చేపడతామన్నారు.

WORLD HEART DAY GREETINGS
upto 50% డిస్కౌంట్
అందరికీ అందుబాటులో అత్యంత ఆధునిక పరికరాలతో
బెస్ట్ క్లినికల్ లేబొరేటరి
D.No.6-1-25, Opp. Vasan Eye Care, Near Nookalamma Temple, Jawahar Street, Kakinada-1. Ph: 94904 97129, 87129 82129
YANNAPU VENKATESWARA RAO (Managing Director) - Ph: 99482 82129

WORLD HEART DAY GREETINGS
చిరుధాన్యాల ఇడ్లీలు
MILLET IDLY
1. సామ ఇడ్లి (Little Millet)
2. కొర్ర ఇడ్లి (Foxtail Millet)
3. అరికె ఇడ్లి (Kodo Millet)
4. రాగి ఇడ్లి (Finger Millet)
5. ఊదల ఇడ్లి (Barnyard Millet)
6. సజ్జ ఇడ్లి (Pearl Millet)
7. జొన్న ఇడ్లి (Sorghum Millet)
8. అండుకొర్ర ఇడ్లి (Browntop Millet)
డాక్టర్స్ ఫుడ్ ప్లాజా
కుళాయి చెరువు ఎదురుగా, రామారావుపేట, కాకినాడ, సెల్: 846 58 28 488

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

సత్యదేవునికి స్వర్ణ పుష్పార్చన

అన్నవరం: సత్యనారాయణ స్వామికి స్వర్ణ పుష్పార్చన శనివారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఏకాదశి సందర్భంగా స్వామివారి మూలవిరాట్‌కు స్వర్ణ పుష్పార్చన, పూజలు చేశారు.

శంఖవరం: శివాలయం సమీపంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏటా నిర్వహించే నవరాత్రి ఉత్సవాలకు శనివారం పందిరిరాట వేశారు.

రూ.1.30లక్షల విరాళం

సర్పవరం జంక్షన్: విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఏపీ విశ్రాంత గిడ్డంగుల సంస్థ ఉద్యోగులు రూ.1.30 లక్షల సొమ్ము విరాళంగా సేకరించారు. శ్రీకాకుళం జిల్లా నిమ్మాడలో వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడికి చెక్కు అందించామని విశ్రాంత జనరల్ మేనేజర్ ప్రసాద్‌నాయుడు శనివారం ప్రకటనలో తెలిపారు.

వ్యాసరచన పోటీల్లో చిన్నారుల ప్రతిభ

సామర్లకోట, కాజులూరు: వ్యాసరచన పోటీలో సామర్లకోట విద్యార్థిని భవ్యశ్రీ జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని హెచ్‌ఎం తోటకూర సాయిరామకృష్ణ తెలిపారు. సేవ్ గర్ల్ ఛైల్డ్ అంశంపై నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలో రూ.5వేల నగదు పురస్కారానికి ఎంపికైందని చెప్పారు. అలాగే, తమ పాఠశాలకు విద్యార్థిని మామిడాడ శిరీష, సలాది ధనేశ్వరి ద్వితీయ స్థానం సాధించినట్లు కాజులూరు జడ్పీ హెచ్‌ఎం పంపన కృష్ణమూర్తి తెలిపారు.

రేపూరు విరాట్‌సాయి 12వ వార్షికోత్సవం

సర్పవరం జంక్షన్: కాకినాడ గ్రామీణం రేపూరు విరాట్‌సాయి ఆలయంలో 12వ వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రైవేటు పాఠశాలలపై ఎందుకు అంత ప్రేమ?

ఎంఈవోపై ఎమ్మెల్యే చినరాజప్ప ఆగ్రహం

సామర్లకోట, గ్రామీణం, పెద్దాపురం, న్యూస్‌టుడే: 'ప్రభుత్వ జీతం తీసుకుంటూ ప్రైవేటు పాఠశాలలపై మీకు అంత ప్రేమ ఎందుకు?' అంటూ మండల విద్యాశాఖాధికారి-1 శివరామకృష్ణయ్యపై పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు అధ్యక్షతన శనివారం జరిగింది. కార్యక్రమంలో శాఖల వారీగా ఎమ్మెల్యే సమీక్షించారు. పి.బి.దేవం ఎంపీటీసీ సభ్యుడు మాకల సూరిబాబు మాట్లాడుతూ గ్రామంలో అనధికారికంగా నిర్వహిస్తున్న పాఠశాల నుంచి పంచాయతీకి పన్నులు బకాయిలు ఉన్నప్పటికీ ఎంఈవో రెన్యూవల్ చేసేందుకు సిఫార్సు చేశారని ఆరోపించారు. ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ లిఖితపూర్వకంగా తనకు ఫిర్యాదు చేస్తే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.



శివరామకృష్ణయ్యపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే

ఏఎన్ఎం కుటుంబానికి సాయం: ఏఎన్ఎం సత్యవేణి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చి.. సచివాలయం సిబ్బంది, మండల పరిషత్తు కార్యాలయ సిబ్బంది కలిసి రూ.1.26లక్షలు సమకూర్చిన మొత్తాన్ని తన చేతుల మీదుగా ఎమ్మెల్యే అందజేశారు. అలాగే, గాంధీబొమ్మ సెంటర్ వద్ద ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యే చినరాజప్ప శివాని, నంది విగ్రహాన్ని బహూకరించారు. పెద్దాపురం మండలం నారాయణపురంలోని కింజరాపు ఎర్రన్నాయుడు కొప్పుల వెలమ సంక్షేమ సంఘ భవనంలో శనివారం సీమంతాలు కార్యక్రమం నిర్వహించగా ఎమ్మెల్యే హాజరయ్యారు.

అధికారుల బాధ్యతల స్వీకరణ

పిఠాపురం, తాళ్లరేవు, గొల్లప్రోలు: పిఠాపురం పాదగయ క్షేత్రం ఈవోగా ఉప కమిషనర్ పి.విశ్వనాథరాజు బాధ్యతలు స్వీకరించారు. శనివారం ఆలయానికి వచ్చిన ఆయనకు సిబ్బంది స్వాగతం పలికారు. ఇప్పటి వరకూ ఈవోగా పనిచేసిన అల్లు వెంకట దుర్గా భవానీ ద్రాక్షారామ భీమేశ్వరస్వామి ఆలయానికి బదిలీ అయ్యారు. అలాగే, తాళ్లరేవు సబ్ రిజిస్ట్రార్‌గా పంతగడ శారద బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. కార్యాలయ సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఇక, గొల్లప్రోలు మండలం డిప్యూటీ తహసీల్దారుగా సౌజన్య శనివారం విధుల్లో చేరారు. ఇక్కడ పనిచేసిన ఇస్మాయిల్ ఎంఎస్‌వోగా బదిలీ కావడంతో సౌజన్యను నియమించారు.

భగత్‌సింగ్ ఆశయ సాధనకు కృషి



నడకుదురులో భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళి

కరప, పెద్దాపురం: భగత్‌సింగ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని యంగ్ మైండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు వాకాడ వెంకటరమణ అన్నారు. కరప మండలం నడకుదురు జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం ఆయన హెచ్ఎం మురళీబాబుతో కలిసి భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళి అర్పించారు. పెద్దాపురం పట్టణం సున్నపుగుంటవీధిలోనూ కార్యక్రమం జరిగింది.



ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతు తెలుపుతున్న కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

తిరుమల లడ్డూ అపవిత్రం చేయడం దారుణం

పిఠాపురం: తిరుమల లడ్డూను అపవిత్రం చేయడం చాలా దారుణమని ఏపీ టిడ్కో కార్పొరేషన్ ఛైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ అన్నారు. పిఠాపురంలో ఏడు రోజులుగా చేస్తున్న ప్రాయశ్చిత్త దీక్షకు శనివారం అజయ్ కుమార్, కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి మర్రెడ్డి శ్రీనివాస్ మద్దతు తెలిపారు. దీక్ష చేస్తున్న వారికి కండువాలు కప్పారు.

'అబద్ధపు ప్రచారం'

పిఠాపురం, సర్పవరం జంక్షన్, పెద్దాపురం: తిరుమల తిరుపతి లడ్డూపై కూటమి ప్రభుత్వం అబద్ధపు ప్రచారం చేస్తోందని వైకాపా ఇన్‌ఛార్జి వంగా గీత మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం పిఠాపురంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. కురసాల కన్నబాబు కాకినాడ గ్రామీణ సర్పవరం జంక్షన్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేయగా.. దవులూరి దొరబాబు పెద్దాపురంలో పూజలు చేపట్టారు.

గుంతల రోడ్లకు మోక్షమెప్పుడు?

పెద్దాపురం, న్యూస్‌టుడే: ఎక్కడో మారుమూల ప్రాంతంలో రోడ్డు కాదు.. సాక్షాత్తూ పెద్దాపురం పట్టణ నడిబొడ్డులో ఉన్న సుధాకాలనీలో ప్రధాన రహదారి అధ్వానంగా తయారైంది. ఏళ్ల క్రితం నిర్మించిన ఇది పూర్తిగా పాడైపోయి.. పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ఈ దారి గుండా రాకపోకలు సాగించే సుమారు 10 కాలనీలకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే, సామర్లకోట పట్టణంలో వర్షం వస్తే మెయిన్ సెంటర్ నుంచి నిమ్మతోటకు వెళ్లే ప్రధాన రోడ్డు ముంపునకు గురై మోకాలి లోతున నీరు నిలబడిపోతోంది. వాహనదారులు నానా పాట్లు పడుతున్నారు. అధికారులు స్పందించాలని వేడుకుంటున్నారు. ఈ విషయమై పెద్దాపురం, సామర్లకోట పురపాలక సంఘ కమిషనర్లు కేవీ పద్మావతి, శ్రీవిద్యతో మాట్లాడగా.. రోడ్ల బాగుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పెద్దాపురంలో సుధాకాలనీలోని ప్రధాన రోడ్డు మరమ్మతుల కోసం పురపాలక సంఘ సాధారణ నిధుల నుంచి రూ.10 లక్షలు కేటాయించామని, టెండర్లు పిలిచినట్లు చెప్పారు.



స్థానిక సుధాకాలనీలో ప్రధాన రహదారి దుస్థితి

ప్రొటోకాల్ రగడ

పాటించని కమిషనర్‌పై చర్యకు కౌన్సిలర్ల డిమాండ్

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: ప్రొటోకాల్ పాటించకుండా వైస్‌ఛైర్మన్, కౌన్సిలర్లను అవమానపరిచిన కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పాలకవర్గ సమావేశాన్ని పలువురు కౌన్సిలర్లు బహిష్కరించి నిరసన తెలిపారు. గొల్లప్రోలు నగర పంచాయతీ పాలకవర్గ సాధారణ సమావేశం ఛైర్మన్ గండ్రేటి మంగతాయారు అధ్యక్షతన శనివారం ప్రారంభమయ్యింది. సమావేశ ప్రారంభంలో అజెండా అంశాలు చదివేందుకు సిద్ధం కాగా తెదేపా కౌన్సిలర్ గుళ్ల సుబ్బారావు మినహా మిగిలిన వైకాపా కౌన్సిలర్లు అంతా ఒక్కసారిగా లేచి కమిషనర్ రవికుమార్, ఏఈ ప్రభాకరరావులపై ప్రశ్నల వర్షం కురిపించారు. సమావేశంలో కొందరు కౌన్సిలర్లు నేలపై కూర్చుని కమిషనర్ తీరుకు నిరసన తెలిపారు. వీధి దీపాలు ఏర్పాటు చేయాలని గత ఏడాదికాలంగా తాము కోరుతూ టెండరు విధానంలో కొనుగోలు చేయాలని తీర్మానాలు చేస్తే.. నిబంధనలకు విరుద్ధంగా నామినేషన్ పద్ధతిలో కొనుగోలు చేయడంపై ప్రశ్నించారు. తాను ఉద్దేశపూర్వకంగా చేయలేదని కమిషనర్ తెలిపారు.



పాలకవర్గ సమావేశంలో కమిషనర్ రవికుమార్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కౌన్సిలర్లు

పవన్‌కల్యాణ్ ఆదేశాలతోనే..: పవన్‌కల్యాణ్ ఆదేశాల మేరకు గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధిలో వీధి దీపాలను స్థానిక నాయకులు, కమిషనర్ ఏర్పాటు చేసినట్లు జనసేన నాయకులు తెలిపారు. నగర పంచాయతీ కార్యాలయం ఎదురుగా శనివారం సాయంత్రం జనసేన నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏర్పాటులో స్వార్థం లేదని, రాజకీయం చేయవద్దని కోరారు.

మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు



మాట్లాడుతున్న ఏపీ టిడ్కో కార్పొరేషన్ ఛైర్మన్ అజయ్‌కుమార్

గొల్లప్రోలు, తాళ్లరేవు, పెదపూడి, పెద్దాపురం, సర్పవరం జంక్షన్: ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు, మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపడతామని ఏపీ టిడ్కో కార్పొరేషన్ ఛైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ అన్నారు. దుర్గాడలో శనివారం సాయంత్రం జరిగిన మన ఇల్లు - మన గౌరవం సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పిఠాపురం ప్రజలు ఇచ్చిన అభిమానమే తనకు లభించిన ఈ పదవి అని చెప్పారు. మర్రెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

★ పెద్దాపురం పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కల్యాణ మండపంలో కమిషనర్ కేవీ పద్మావతి అధ్యక్షతన, తాళ్లరేవు మండలం చొల్లంగి సచివాలయంలో ఏఈ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. పెదపూడిలో తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్టాగంగాధర చౌదరి ఆధర్యంలో.. సర్పవరం జంక్షన్‌లోని కాకినాడ గ్రామీణ మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో పీడీ సత్యనారాయణ అధ్యక్షతన ఎమ్మెల్యే పంతం నానాజీ సమక్షంలో కార్యక్రమం నిర్వహించి.. చర్చించారు.



పోటీలు ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే వర్మ, ప్రిన్సిపల్ కేశవరావు

ఆర్చరీలో అదరగొట్టి.. రగ్బీలో రాణించి..

పిఠాపురం, న్యూస్‌టుడే: క్రీడలతో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని.. చదువు, ఉద్యోగాల్లో మంచి అవకాశాలు పొందొచ్చని మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీఎస్ఎన్ వర్మ అన్నారు. శనివారం పిఠాపురం ఆర్ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన జిల్లా స్కూల్ గేమ్స్ రగ్బీ, ఆర్చరీ ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీలను ప్రారంభించిన వర్మ, ప్రిన్సిపల్ కేశవరావు మాట్లాడారు. 200 మంది వరకూ క్రీడాకారులు తలపడ్డారు. 24 మంది బాలురు, 24 మంది బాలికలను ఎంపిక చేశారు. శివరామకృష్ణ, వియ్యపు రామన్నరాజు, ఇమ్మిడిశెట్టి నాగేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

సామర్లకోట: సామర్లకోట మండల పెన్షనర్ల సంఘ అధ్యక్షుడిగా ఆర్వీ పల్లేశ్వరరావు ఎన్నియ్యారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ ఎన్నిక జరిగింది. ఉపాధ్యక్షులుగా శిద్దా సూర్యనారాయణ, కార్యదర్శిగా జీవీ రాఘవ, కోశాధికారిగా ఎం.డానియేల్ వరప్రసాద్, సహాయ కార్యదర్శులుగా సత్యాల జాన్‌కెనడిబాబు, ఎస్.సత్యనాయుడు, కార్యనిర్వాహక సభ్యులుగా బి.రాజేశ్వరి ఎన్నికయ్యారు.

రాష్ట్రస్థాయి ఈత పోటీలకు ఎంపిక

పెదపూడి: మండలంలోని జి.మామిడాడ జడ్పీ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని సంధ్య రాష్ట్రస్థాయి ఈత పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు ఎస్.వెంకటరెడ్డి శనివారం తెలిపారు. ఇటీవల కాకినాడలో జరిగిన ఎస్‌జీఎఫ్ జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.

30న రాష్ట్రస్థాయి శిక్షణ

కాకినాడ నగరం: ఆంధ్రప్రదేశ్ శాస్త్ర, సాంకేతిక మండలి, పాఠశాల విద్యా శాఖ, జేఎన్‌టీయూ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం జరిగే రాష్ట్రస్థాయి సైన్స్ ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని జయప్రదం చేయాలని డీఈవో పి.రమేష్ పిలుపునిచ్చారు. దీనికి సంబంధించి వాట్సాప్ ప్రచార సందేశం, గోడపత్రికలను శుక్రవారం ఆయన తన కార్యాలయంలో ఆవిష్కరించారు. 'సైన్స్‌లో నూతన పోకడలు' అంశంపై శిక్షణ ఉంటుందన్నారు. సైన్స్ విద్యలో నూతన కృత్రిమ మేధస్సును ఉపయోగించడం, ప్రాజెక్టు ఆధారిత అభ్యాసం, పరిశోధన పద్ధతి, సైన్స్ బోధనలో యాప్స్ ఆవశ్యకత అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస వినీల్, ఏఎంవో వెంకట్రామిరెడ్డి, డీసీఈబీ కార్యదర్శి వెంకట్రావు, జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు

దసరా ముహూర్తం రాట

పెద్దాపురం: శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శనివారం పట్టణంలోని పాతబస్టాండ్ వద్ద మినీ వ్యాన్ల సంఘం, స్థానిక వర్తులవారివీధిలోని భువనేశ్వరి పీఠంలో దసరా రాట ముహూర్తం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఠం నిర్వాహకులు చింతా గోపి శర్మ సిద్ధాంతి పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లు వాడితే జరిమానా

తాళ్లరేవు: జి.వేమవరం పంచాయతీ కార్యాలయం వద్ద స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం, స్వర్ణాంధ్ర 2047 అంశాలపై శనివారం గ్రామసభ సర్పంచి సూరిబాబు అధ్యక్షతన జరిగింది. గ్రామంలో ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నిషేధించాలని ప్రజలంతా ముక్త కంఠంతో తీర్మానం చేశారు. అమలు చేయకపోతే రూ.10 వేల జరిమానా విధించాలని సభ నిర్ణయాన్ని పంచాయతీ కార్యదర్శి సుధారాణి శనివారం వెల్లడించారు.

అన్న సమారాధనలు

కరప, న్యూస్‌టుడే: కరపలో శనివారం వైభవంగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కొత్తపేట రామాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

కొండ చిలువ కలకలం

పెద్దాపురం: ఇటీవల ఏలేరు వరదల నేపథ్యంలో ఏలేరు పరివాహక మండలాల్లోని గ్రామాల్లో కొండ చిలువలు దర్శనమిస్తున్నాయి. తాజాగా పెద్దాపురం మండలం కట్టమూరు నుంచి జె.తిమ్మాపురం వెళ్లే ర.భ. శాఖకు చెందిన ప్రధాన రోడ్డుపై శనివారం రాత్రి సుమారు 15 అడుగుల పొడవైన కొండ చిలువ కనిపించింది. అటుగా వెళుతున్న యువకులు చరవాణిలో ఫోటోలు తీశారు.

సీఎం సహాయ నిధికి రూ.2.05 లక్షలు

కాకినాడ నగరం: రాష్ట్రంలో వర్షాలు, వరదలతో నష్టపోయిన బాధితులకు కాకినాడకు చెందిన దాతలు రూ.2.05 లక్షల సాయం అందించారు. ఈ మేరకు చెక్కును నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబుకు ఇచ్చారు. పైడా నారాయణ ట్రస్ట్, చౌల్ట్రీ తరపున రూ.1.05 లక్షలు చెక్కు, శ్రియ జ్యూయలర్స్ అధినేత విశ్వేశ్వరరావు రూ.లక్ష విలువైన చెక్కును అందజేశారు. దాతలను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో పైడా శ్రీనివాస్, రామకృష్ణ, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఇద్దరు బైకు చోరుల అరెస్టు

మసీదుసెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాల చోరీ కేసుల్లో ఇద్దరు నిందితులను అరెస్టుచేసి 20 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ కేసుల్లో ఏ1 కాకినాడ రాగంపేటకి చెందిన కడగాల ఏసు (19), ఏ2గా కొయ్యావారివీధికి చెందిన గొర్రెల దుర్గాప్రసాద్ (24)ని గుర్తించామని చెప్పారు. కాకినాడ నగర, గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లు, దుకాణాల ముందు నిలిపిన, తాళాలు వేసిన మోటార్ సైకిళ్లను మారు తాళాల సాయంతో ఎత్తుకెళ్లడం, వైర్లు కలిపి స్టార్ట్ చేయడంలో ఏసు నిపుణుడని, దుర్గాప్రసాద్ వాటిని విక్రయించి ఆ డబ్బుతో జల్సా చేసేవారని పేర్కొన్నారు. ప్రత్యేక బృందాల్ని ఏర్పాటుచేసి సీసీ ఫుటేజ్ ఆధారంగా దొంగలను అరెస్ట్ చేశామని ఎస్పీ వివరించారు.

కంటి సంరక్షణ అవసరం

సామర్లకోట: సామర్లకోటలోని అయోధ్యరామపురం బచ్చు ఫౌండేషన్ పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలో శనివారం దృష్టి నేత్ర ఆసుపత్రి వైద్య నిపుణురాలు ఎన్.మాధురి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.

అన్నవరంలో హాల్ట్ ఇవ్వాలని వినతి

తుని, తుని గ్రామీణం: అన్నవరం దేవస్థానానికి దగ్గరలో తలుపులమ్మ లోవ దేవస్థానం కూడా ఉండటంతో అన్నవరం రైల్వే స్టేషన్‌లో వందేభారత్ రైలుకు హాల్ట్ కల్పించాలని ఎమ్మెల్యే దివ్య విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, ఏలూరు ఎంపీ మహేష్‌యాదవ్‌కు లేఖ రాశారు.

అవీ ఇవీ అన్నీ

పౌష్టికాహార కిట్లు పంపిణీ

కాజులూరు: ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని భీమాబాయి మహిళా మండలి పీడీ వాసంశెట్టి నందివర్ధన అన్నారు. గొల్లపాలెంలో శనివారం మహిళా మండలి ఆధ్వర్యంలో పౌష్టికాహార కిట్లను పంపిణీచేశారు.

ఇంటింటికీ 'ఇది మంచి ప్రభుత్వం'

తాళ్లరేవు: ఉప్పంగలలో మాజీ సర్పంచి మట్టపర్తి శ్రీనివాసరావు, దడాల సువర్ణలత.. ఇంజరంలో వేగేశ్న శ్రీనురాజు, శీలం ఆంజనేయులు, పటవలలో భజన సత్తిబాబు.. గాడిమొగలో సంగాడి కామేశ్వరరావు తదితరుల ఆధ్వర్యంలో శనివారం ఇంటింటికీ తిరుగుతూ 'ఇది మంచి ప్రభుత్వం' పై ప్రచారం చేశారు.

బస్‌పాస్‌లు పంపిణీ

సాంబమూర్తినగర్: ఎంఎస్ఎన్ ఛారిటీస్ హైస్కూల్ విద్యార్థులకు శనివారం బస్‌పాస్‌లు ఉచితంగా పంపిణీ చేసినట్లు కాకినాడ డిపో అసిస్టెంట్ కమిషనర్ ఎంయూవీ మనోహర్ తెలిపారు.

సభ్యత్వాల నమోదు

గొల్లప్రోలు: పాఠశాలల్లో ఉపాధ్యాయుల నుంచి నోబుల్ టీచర్స్ అసోసియేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం నిర్వహించారు. అసోసియేషన్ కాకినాడ జిల్లా గౌరవాధ్యక్షుడు కొప్పర్తి సుబ్రహ్మణ్యేశ్వరరావు తదితరులు ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించారు.



ముంపు ప్రాంతాలను పరిశీలిస్తున్న ఏపీఐఐసీ జడ్ఎం రమణారెడ్డి

ఆటోనగర్ ముంపుపై కార్మికుల ఆందోళన

సర్పవరం (సర్పవరం జంక్షన్), న్యూస్‌టుడే: కాకినాడ గ్రామీణం సర్పవరం గ్రామంలోని ఏపీఐఐసీ ఆటోనగర్ ప్రాంతం ముంపునకు గురికావడంతో శనివారం కార్మికులు ఆందోళనకు దిగారు. సర్పవరం - మాధవపట్నం ప్రధాన రహదారిపై ఆటోనగర్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గరగ సత్తిబాబు ఆధ్వర్యంలో ఈ నిరసన జరిగింది. ఏపీఐఐసీ జడ్ఎం రమణారెడ్డి ముంపు ప్రాంతాలను పరిశీలించారు. రెండు నెలల్లో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో శాంతించారు. రామలింగరాజు, గుత్తుల వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

'సిబ్బంది నిర్లక్ష్యంతో రైతులకు అన్యాయం'

కరప, న్యూస్‌టుడే: సహకార సంఘ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఐటీశాఖ విధించిన జరిమానాను, తమ షేర్ ధనం నుంచి రూ.10లక్షల మేర చెల్లించడం పట్ల పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు సమాచారం ఇవ్వకుండా అలా ఎలా చెల్లిస్తారని ప్రశ్నించారు. కరప ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘంలో శనివారం ఆ శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్, పర్సన్ ఇన్‌ఛార్జి ఎన్‌వీఎస్ఆర్‌కె దుర్గాప్రసాద్ సంఘ పరిధిలోని పలువురు రైతులతో మహాజన సభ నిర్వహించి జమా ఖర్చులు, ప్రగతిపై చర్చించారు. మూడేళ్ల నుంచి రిటర్న్స్ దాఖలు చేయకపోగా రూ.80లక్షలు జరిమానా పడిందని.. ఆ జరిమానా చెల్లించే క్రమంలో రైతులకు చెందిన షేర్ ధనంలోని రూ.10లక్షలను సమాచారం లేకుండా వెచ్చించడంపై నిలదీశారు. నక్కా వీరభద్రరావు, గొర్రెల శ్రీనివాసరావు, రెడ్డి భద్రం పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పెద్దాపురం, న్యూస్‌టుడే: పెద్దాపురం మండలం మర్లావ ఫీడర్‌పై విద్యుత్తు మరమ్మతులు నిర్వహిస్తున్నందున ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పలు గ్రామాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆ శాఖ ఈఈ ఏపీఎన్‌డీఎస్ ప్రభాకర్ తెలిపారు. దివిలి విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని చదలాడ, ఉలిమేశ్వరం, కాండ్రకోట, గుడివాడ, సిరివాడ, తూర్పుపాకలు, మర్లావ గ్రామాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని చెప్పారు.

ఉద్ధృతంగా వరద నీటి ప్రవాహం



జగనన్న కాలనీ మార్గంలో సుద్దగడ్డ వరదనీరు

గొల్లప్రోలు: గొల్లప్రోలు జగనన్న కాలనీకి వెళ్లే మార్గంలో సుద్దగడ్డ వరదనీరు ఉద్ధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఇబ్బందులు పడుతున్నామని, గతంలో మాదిరిగా పడవను ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. గొల్లప్రోలు నుంచి సూరంపేట వెళ్లే మార్గంలో వరదనీరు ప్రవహిస్తుండటంతో నీటిలో నుంచే అక్కడి ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. తాటిపర్తి వెళ్లే పుంత రోడ్డులో కాజ్‌వే పై నుంచి నీరు వెళుతుండటంతో రాకపోకలు నిలిచిపోయాయి. సుద్దగడ్డ, ఏలేరు కాలువలు ఉద్ధృతంగా ప్రవహిస్తుండడంతో గొల్లప్రోలులోని 150 ఎకరాల పంట పొలాలు ముంపునకు గురయ్యాయి. తహసీల్దారు సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు వరద ప్రాంతాల్లో పర్యటించారు.

ముగిసిన తెలుగు భాషా వారోత్సవాలు

కాజులూరు, పెద్దాపురం: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో వారం రోజులుగా జరుగుతున్న తెలుగుభాషా వారోత్సావాలు శనివారంతో ముగిశాయి. గురజాడ అప్పారావు జయంతిని పురస్కరించుకుని వారోత్సవాలు ప్రారంభించిన ఉపాధ్యాయులు గుర్రం జాషువా జయంతి రోజున ముగింపు పలికారు. అలాగే, పెద్దాపురం పట్టణంలోని వరహాలయ్యపేటలోని యాసలపు సూర్యారావు స్మారక భవనంలో గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

దర్శనం ద్వారా రూ.2.29 లక్షలు ఆదాయం

పెద్దాపురం: తిరుపతి శ్రీశృంగార వల్లభస్వామిని శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దర్శించుకున్నారు. తద్వారా రూ.2.29 లక్షల ఆదాయం సమకూరిందని ఈవో వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. వచ్చిన భక్తులకు ఉచిత ప్రసాదం అందించినట్లు ఆయన తెలిపారు.

Wanted

Receptionist -(F)
Evening shift 4-10 pm having computer knowledge

Nursing Staff -2
(GNM/ANM) shift duties
Salary negotiable. (depends on experience and pleasing attitude). Call / Whats App 88860 66888 your resume.

Sri Laasya Hospital
Gandhinagar,Kakinada.

ప్రకటన

ది. 25-08-2024 సం.రం. తేదీన ఈనాడు దినపత్రిక కాకినాడ ఎడిషన్ లో శ్రీ వి.వి. కేశవ రమణారావు, అడ్వకేట్, కాకినాడ ద్వారా వారి క్లయింట్లు బెంగళూరు కాపురస్థులు **1 చెరుకూరి కామాక్షి** W/o వినాయకరావు **2. చెరుకూరి శివ దేవి** D/o వినాయకరావు **3. చెరుకూరి కృష్ణ చైతన్య** S/o వినాయకరావు లు వారి సంజాయిషీపై ఇచ్చిన ప్రకటన అవాస్తవాలతో కూడి వున్నదని మా క్లయింట్లు **1. తుమ్మల బుల్లియ్య** S/o రామస్వామి **2 పిన్నం వెంకట సుబ్బారావు** S/o బ్రహ్మం **3. పిన్నం పద్మావతి** W/o వెంకట సుబ్బారావు గార్లు తెలియచేయుచున్నారు. మా క్లయింట్లు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం సదరు పత్రికా ప్రకటనలోని షెడ్యూల్ ఆస్తికి చెరుకూరి కామాక్షి వగైరాలు సంపూర్ణ హక్కుదారులు అను మాట అవాస్తవం. దావా **O.S. 63/2008** లో వీరు ప్రతివాదులుగా వుండి వేరే షెడ్యూల్ ఆస్తులను ఉదహరించి హక్కులను క్లెయిం చేసియున్నారు. వారు జారీ చేసిన ప్రకటనలో ఉదహరించిన ఆస్తికి సదరు వ్యక్తులు హక్కుదారులని సదరు దావాలో చెప్పబడలేదు. వారు వారి హక్కులను నిరూపించుకోవలెను. సృష్టించిన కాగితములతో, అబద్ధపు సంగతులతో మా క్లయింట్లు దావా చేసినారని చెప్పుట అవాస్తవము. చెరుకూరి కామాక్షి వగైరాలు జారీ చేసిన పత్రికా ప్రకటన మా క్లయింట్లకు సంఘంలో తీవ్రమైన పరువు నష్టం కలిగించినది. మా క్లయింట్లు తీవ్రమైన మనస్తాపానికి గురి అయ్యారు. ప్రకటనలో చెప్పబడిన ఆస్తికి మా క్లయింట్లకు అమ్మినవారు, వారి ద్వారా మా క్లయింట్లు హక్కుదారులని తెలియచేడమైనది. సదరు ఆస్తిని అబద్ధపు సంగతులతో అన్యాక్రాంతం చేసే అవసరం మా క్లయింట్లకు లేదు. ప్రజానీకాన్ని హెచ్చరించే హక్కు చెరుకూరి కామాక్షి వగైరాలకు లేదు అని మా క్లయింట్లు తెలియచేయుచున్నారు. దావాలో వారు చేసిన వాదనలను, తీర్పు సంగతులను సరిగా చదువుకోవలెను. వ్యక్తిగతముగా సరైన సమాధానం పంపుటకు సదరు వ్యక్తులు వారి పూర్తి చిరునామాలను ఇవ్వవలసినదిగా మా క్లయింట్లు కోరుచున్నారు.

జ్యోతుల ఆర్. వి. ఎస్. వి. సాగర్
అడ్వకేట్, కాకినాడ.
కాకినాడ
ది.28-9-2024 ఫోన్: 9949228605

జనరల్ నోటీసు

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు పెద్దాపురం వారి కోర్టులో

IA. No:350/2023
OS No:18/2023

Between: 1. వుండవల్లి పద్మరాజు, తండ్రి: వెంకటరాజు, వయస్సు 41సం॥లు, వ్యవసాయం, డోర్‌నెంబర్ 2-45, రాయభూపాలపట్నం గ్రామం, పెద్దాపురం మండలం, పెద్దాపురం JCJC
2. పసల నాగేశ్వరరావు, తండ్రి: సుబ్బారావు, 47సం॥లు, వ్యవసాయం, డోర్‌నెంబర్: 18-4-6, అయోధ్యరామపురం, సామర్లకోట, సామర్లకోట గ్రామం, కాకినాడ JCJC
3. పసల గోవిందు, తండ్రి: వీరభద్రరావు, 41సం॥లు, వ్యవసాయం, డోర్‌నెంబర్: 18-4-6, అయోధ్యరామపురం, సామర్లకోట, సామర్లకోట మండలం, కాకినాడ JCJC
4. నల్లల గోవిందరాజు, S/o సాంబమూర్తి, 51సం॥లు, వ్యవసాయం, డోర్‌నెం: 7-7-26/1, రైల్వేస్టేషన్ రోడ్, రామారావుపేట, కాకినాడ, కాకినాడ JCJC
5. చుండ్రు జోగేశ్వరరావు, తండ్రి మల్లికార్జునరావు, 38సం॥లు, వ్యవసాయం, డోర్‌నెం: 2-2/3, రాయభూపాలపట్నం గ్రామం, పెద్దాపురం మండలం, పెద్దాపురం JCJC
6. నిమ్మలపూడి సుబ్బారావు, S/o రామ్మూర్తి, 60సం॥లు, వ్యవసాయం, డోర్‌నెం: 2-93, రాయభూపాలపట్నం గ్రామం, పెద్దాపురం మండలం, పెద్దాపురం JCJC

మరియు

1. కానూరు రామలింగేశ్వరరావు, తండ్రి వీరభద్రరావు, 46సం॥లు, వ్యాపారం, డోర్‌నెం: 3-39, రాయభూపాలపట్నం గ్రామం, పెద్దాపురం మండలం, పెద్దాపురం JCJC
2. గిడుతూరి మురళీకృష్ణ, తండ్రి సీతారామయ్య, 36సం॥లు, వ్యవసాయం, డోర్‌నెం: 4-4-30, బాపిరాజుగారి వీధి, మండపేట గ్రామం, మండపేట మండలం, ఆలమూరు JCJC
3. గిడుతూరి అనంతలక్ష్మి, భర్త మురళీకృష్ణ, 32 సం॥లు, గృహిణి, 4-4-30, బాపిరాజుగారి వీధి, మండపేట గ్రామం, మండపేట మండలం, ఆలమూరు JCJC
4. నిమ్మలపూడి సత్యనారాయణ, S/o సుబ్బన్న, 32 సం॥లు, 3-12, రాయభూపాలపట్నం గ్రామం, పెద్దాపురం మండలం, పెద్దాపురం JCJC

పై నెంబరు గల దావా పిటీషన్‌లో 1వ ప్రతివాదికి మహారాజశ్రీ పైన తెలిపిన కోర్టువారు పలుమార్లు దావా పిటీషన్ సమన్లు పంపినప్పటికి సదరు 1వ ప్రతివాది తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నాడు. పై నెంబరు దావా పిటీషన్‌లో 16-10-2024 తేదీన వాయిదా అయి ఉన్నది. కావున మీరు పైన తేదీన, పైన తెలిపిన కోర్టులో ఉదయం 10.30 ని॥లకు హాజరై ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని ఎడల పై దావా పిటీషన్‌లో తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)

పెద్దాపురం, **గుణ్ణం రవికుమార్,** అడ్వకేట్
తేది: 29-9-2024. సామర్లకోట, Cell: 96768 04050

జనరల్ నోటీసు

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు పెద్దాపురం వారి కోర్టులో

OS No:18/2023

Between: 1. వుండవల్లి పద్మరాజు, తండ్రి: వెంకటరాజు, వయస్సు 41సం॥లు, వ్యవసాయం, డోర్‌నెంబర్ 2-45, రాయభూపాలపట్నం గ్రామం, పెద్దాపురం మండలం, పెద్దాపురం JCJC
2. పసల నాగేశ్వరరావు, తండ్రి: సుబ్బారావు, 47సం॥లు, వ్యవసాయం, డోర్‌నెంబర్: 18-4-6, అయోధ్యరామపురం, సామర్లకోట, సామర్లకోట గ్రామం, కాకినాడ JCJC
3. పసల గోవిందు, తండ్రి: వీరభద్రరావు, 41సం॥లు, వ్యవసాయం, డోర్‌నెంబర్: 18-4-6, అయోధ్యరామపురం, సామర్లకోట, సామర్లకోట మండలం, కాకినాడ JCJC
4. నల్లల గోవిందరాజు, S/o సాంబమూర్తి, 51సం॥లు, వ్యవసాయం, డోర్‌నెం: 7-7-26/1, రైల్వేస్టేషన్ రోడ్, రామారావుపేట, కాకినాడ, కాకినాడ JCJC
5. చుండ్రు జోగేశ్వరరావు, తండ్రి మల్లికార్జునరావు, 38సం॥లు, వ్యవసాయం, డోర్‌నెం: 2-2/3, రాయభూపాలపట్నం గ్రామం, పెద్దాపురం మండలం, పెద్దాపురం JCJC
6. నిమ్మలపూడి సుబ్బారావు, S/o రామ్మూర్తి, 60సం॥లు, వ్యవసాయం, డోర్‌నెం: 2-93, రాయభూపాలపట్నం గ్రామం, పెద్దాపురం మండలం, పెద్దాపురం JCJC

మరియు

1. కానూరు రామలింగేశ్వరరావు, తండ్రి వీరభద్రరావు, 46సం॥లు, వ్యాపారం, డోర్‌నెం: 3-39, రాయభూపాలపట్నం గ్రామం, పెద్దాపురం మండలం, పెద్దాపురం JCJC
2. గిడుతూరి మురళీకృష్ణ, తండ్రి సీతారామయ్య, 36సం॥లు, వ్యవసాయం, డోర్‌నెం: 4-4-30, బాపిరాజుగారి వీధి, మండపేట గ్రామం, మండపేట మండలం, ఆలమూరు JCJC
3. గిడుతూరి అనంతలక్ష్మి, భర్త మురళీకృష్ణ, 32 సం॥లు, గృహిణి, 4-4-30, బాపిరాజుగారి వీధి, మండపేట గ్రామం, మండపేట మండలం, ఆలమూరు JCJC
4. నిమ్మలపూడి సత్యనారాయణ, S/o సుబ్బన్న, 32 సం॥లు, 3-12, రాయభూపాలపట్నం గ్రామం, పెద్దాపురం మండలం, పెద్దాపురం JCJC

పై నెంబరు గల దావా పిటీషన్‌లో 1వ ప్రతివాదికి మహారాజశ్రీ పైన తెలిపిన కోర్టువారు పలుమార్లు దావా పిటీషన్ సమన్లు పంపినప్పటికి సదరు 1వ ప్రతివాది తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నాడు. పై నెంబరు దావా పిటీషన్‌లో 16-10-2024 తేదీన వాయిదా అయి ఉన్నది. కావున మీరు పైన తేదీన, పైన తెలిపిన కోర్టులో ఉదయం 10.30 ని॥లకు హాజరై ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని ఎడల పై దావా పిటీషన్‌లో తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)

పెద్దాపురం, **గుణ్ణం రవికుమార్,** అడ్వకేట్
తేది: 29-9-2024. సామర్లకోట, Cell: 96768 04050

WORLD HEART DAY GREETINGS
upto 50% డిస్కౌంట్
అందరికీ అందుబాటులో అత్యంత ఆధునిక పరికరాలతో
బెస్ట్ క్లినికల్ లేబొరేటరి
D.No.6-1-25, Opp. Vasan Eye Care, Near Nookalamma Temple, Jawahar Street, Kakinada-1. Ph: 94904 97129, 87129 82129
YANNAPU VENKATESWARA RAO (Managing Director) - Ph: 99482 82129

WORLD HEART DAY GREETINGS
DOCTORS FOOD PLAZA
చిరుధాన్యాల ఇడ్లీలు
MILLET IDLY
1. సామ ఇడ్లీ (Little Millet)
2. కొర్ర ఇడ్లీ (Foxtail Millet)
3. అరికె ఇడ్లీ (Kodo Millet)
4. రాగి ఇడ్లీ (Finger Millet)
5. ఊదల ఇడ్లీ (Barnyard Millet)
6. సజ్జ ఇడ్లీ (Pearl Millet)
7. జొన్న ఇడ్లీ (Sorghum Millet)
8. అండుకొర్ర ఇడ్లీ (Browntop Millet)
డాక్టర్స్ ఫుడ్ ప్లాజా
కుళాయి చెరువు ఎదురుగా, రామారావుపేట, కాకినాడ, సెల్: 846 58 28 488

(c) eenadu

తుని

•తుని •ప్రత్తిపాడు •జగ్గంపేట

వందేభారత్‌కు అన్నవరంలో హాల్ట్ ఇవ్వాలని వినతి

తుని, తుని గ్రామీణం: అన్నవరం దేవస్థానానికి దగ్గరలో తలుపులమ్మ లోవ దేవస్థానం కూడా ఉండటంతో అన్నవరం రైల్వేస్టేషన్‌లో వందేభారత్ రైలుకు హాల్ట్ కల్పించాలని ఎమ్మెల్యే యనమల దివ్య విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, ఏలూరు ఎంపీ మహేష్‌యాదవ్‌కు లేఖ రాశారు. ఈ రెండు దేవస్థానాలకు భక్తులు ఎక్కువగా వస్తుంటారని హాల్ట్ అవసరమన్నారు.

పక్కాగా సవరణ ప్రక్రియ

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ 2025 ప్రక్రియ పక్కాగా జరిగేలా రాజకీయ పక్షాలు సహకరించాలని తహసీల్దారు, ఏఈఆర్వో సూర్యప్రభ కోరారు. ప్రత్తిపాడు రెవెన్యూ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో శనివారం సమావేశం నిర్వహించారు. సవరణ ప్రక్రియలో భాగంగా ఇంటింటి సర్వే జరుగుతోందన్నారు.

రైతులకు చేదోడుగా ప్రకృతి సాగు

ప్రత్తిపాడు: ప్రకృతి వ్యవసాయం సిబ్బందికి కషాయాల తయారీపై శిక్షణ కార్యక్రమం ప్రత్తిపాడు మండల మహిళా సమాఖ్య భవనంలో శనివారం జరిగింది. ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ ఎలియాజర్ ఈ శిక్షణ కార్యక్రమంలో సిబ్బందికి పలు సూచనలు చేశారు. నమూనా మండలంగా ఉన్న ప్రత్తిపాడులో ప్రతి యూనిట్ పరిధిలోనూ బయో ఇన్‌పుట్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు.

సత్యదేవునికి స్వర్ణ పుష్పార్చన

అన్నవరం: సత్యనారాయణ స్వామికి స్వర్ణ పుష్పార్చన శనివారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఏకాదశి సందర్భంగా స్వామివారి మూల విరాట్‌కు స్వర్ణ పుష్పార్చన, పూజలు చేశారు.

శంఖవరం: శివాలయం సమీపంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏటా నిర్వహించే నవ రాత్రి ఉత్సవాలకు శనివారం పందిరిరాట వేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పైపులైను బాగు చేశారు

శంఖవరం: మండపం గ్రామంలో సచివాలయం వద్ద వీధిలో పైపులైను దెబ్బతిని తాగునీరు వృథాగా పోతోంది. సమస్యను పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు వద్ద ప్రస్తావించగా సిబ్బందితో పైపులైను బాగు చేయించారు.

మురుగు తొలగించారు

శంఖవరం: మండలంలోని కత్తిపూడి 4వ వార్డులో మురుగు, చెత్త పేరుకుపోవడంతో స్థానికులు దోమలతో ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి చక్రవర్తి వద్ద ప్రస్తావించగా వెంటనే సిబ్బందిని పంపి చెత్త, మురుగు తొలగింపజేశారు.

స్పందనకు వందనం

సమయం: ఉ. 10 గం. నుంచి మ. ఒంటి గంట మధ్య మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

మధ్యాహ్న భోజనం తనిఖీ



విద్యార్థులతో పాఠ్యాంశాలు చదివిస్తున్న డీఈవో రమేష్

ఏలేశ్వరం: లింగంపర్తి జడ్పీ ఉన్నత పాఠశాలను డీఈవో రమేష్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థులతో మాట్లాడి పఠనా సామర్థ్యాలను గమనించారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి హెచ్‌ఎం సునీతకు శుచి, శుభ్రత ఉండేలా చూడాలన్నారు. విద్యార్థులు రోజూ పాఠశాలకు వచ్చేలా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎంఈవో బి. అబ్బాయి, ఎంఈవో- 2 కె.వరలక్ష్మి తదితరులు ఉన్నారు.

కొండల్లో సిరుల పంట

న్యూస్‌టుడే-ప్రత్తిపాడు



ధారపల్లిలో రోజూ జాలువారే జలపాతం



కొండల మధ్య మాగాణి

ఉపప్రణాళిక మన్యంలోని కొండలు.. బండల నడుమ మాగాణి కళ్లను కట్టిపడేస్తోంది. బండలో పొలం గట్టున దర్శనమిచ్చే శైలంలో నాణ్యమైన దిగుబడి వస్తోంది. ఈ సాగుకు కొండల్లోంచి జాలువారే జలపాతాలు, నీటి ధారలే ఆధారం. మండలంలోని ధారపల్లి, తోటపల్లి, ఎరకు పాలెం సమీప కొండల్లో వరి, అరటితో సహా వివిధ పంటలు అన్ని కాలాల్లోనూ కనువిందు చేస్తున్నాయి. ఈ జల ధారలు ఏడాది పొడవునా పర్యాటక ప్రాంతాలుగా ఉంటుండగా.. సమీపంలోని కొండ వాలులు, గిరుల మధ్య సారవంతమైన మట్టిలో సాగు పండిస్తున్నారు. ఇలా ప్రత్తిపాడు నియోజకవర్గంలో సుమారు రెండు వేల ఎకరాల్లో సేద్యం కనిపిస్తుంది. ఏటా వరి ఎకరాకు 25 బస్తాలకు తగ్గకుండా దిగుబడి సాధిస్తోంది. కూరగాయల సాగు సజావుగానే ఉంది. అతి వృష్టి, అనావృష్టితో సంబంధం లేదు. జలధారలే జీవనాధారంగా సాగు సిరి ఎందరికో ఉపాధి అవుతోంది. ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఉపప్రణాళిక మన్యం 32 గ్రామాల్లో విస్తరించి ఉండగా కొండల్లోంచి వచ్చే నీటిని మళ్లించుకుని వ్యవసాయం చేయడం. వరి, అరటి, కూరగాయలు ఇలా సాగు వైవిధ్యాన్ని చూపుతున్నారు. సముద్రమట్టానికి వందల మీటర్ల ఎత్తులో ఉండే బురదకోట, కె.మిర్తివాడ, వాపనపాడు, కొండపల్లి, తదితర ఉపప్రణాళిక మన్యం పల్లెల్లో కనిపిస్తుంది. ఇక్కడి జలవనరులు, భౌగోళిక పరిస్థితులు, నేల స్వభావాన్ని బట్టి గిరిజన రైతులకు మార్గదర్శనం ప్రకృతి అందులకు తోడు కొండల నడుమ నాణ్యమైన ఆహార ఉత్పత్తులు దొరుకుతాయి. నియోజకవర్గంలో కొండల్లోంచి వచ్చే నీటిధార ఆధారంగానే కిత్తమూరిపేట సమీపంలో చంద్రబాబు సాగర్ నిర్మించారు. మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టు సుబ్బారెడ్డిసాగర్‌కు గిరుల్లోంచి వచ్చే నీరూ చేరుతుంది.



జలపాతం నుంచి వచ్చే నీటితోనే కూరగాయల సాగు

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు కేజీబీవీ విద్యార్థిని

తుని గ్రామీణం: రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు వి.కొత్తూరు కస్తుర్బాగాంధీ పాఠశాలలో జూనియర్ ఇంటర్ చదువుతున్న బసనబోయిన సిరి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ అమృతవాణి తెలిపారు. అక్టోబరు 2, 3 తేదీల్లో కర్నూలులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో సిరి పాల్గొననున్నారు.

మహనీయుల ఆశయ స్ఫూర్తితో ముందుకు..

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి.సునీత అన్నారు. విప్లవవీరుడు భగత్ సింగ్, కవి గుర్రం జాషువ జయంతి సందర్భంగా శనివారం జరిగిన సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ.. ఇరువురి జీవిత చరిత్రలను విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. వైస్ ప్రిన్సిపల్ డి.చెన్నారావు, ఎన్ఎస్ఎస్ పీవో ప్రగడ ప్రయోగమూర్తి, అధ్యాపకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దారు మురార్జి

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

• ఎంపీపీతో సహా పలువురి గైర్హాజరు

తొండంగి: తొండంగి ఎంపీపీ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశం తూతూమంత్రంగా జరిగింది. ఎంపీపీ దడాల సువర్ణలతతో సహా పలువురు ప్రజాప్రతినిధులు రాలేదు. ఉదయం 10:30 గంటలకు జరగాల్సిన సమావేశం గంట ఆలస్యంగా 11:30 గంటలకు ప్రారంభమైంది. తొండంగి-తుని వరకు ఆర్టీసీ బస్సులు నడపాలని సభ్యులు కోరారు. ఎంపీడీవో మార్కండేశ్వరరావు, తహసీల్దారు మురార్జి పాల్గొన్నారు.

మేము సైతం.. సేవలో తరిస్తూ..

కిర్లంపూడి, న్యూస్‌టుడే: 'పరోపకారం ఇదం పుణ్యం' అని సత్యసాయి సందేశం. దానిని ఆయన భక్తులు ఆచరణలో పెట్టి ఎందరో దీర్ఘకాలిక రోగులకు స్వాంతన చేకూర్చుతున్నారు. కిర్లంపూడికి చెందిన సత్యసాయి సేవాసమితి నిర్వాహకులు ఈ దిశగా ఒక అడుగు ముందుకేసి శరీరంలోని నరాలలో రక్తపు గడ్డల వల్ల ఇబ్బంది పడుతున్న వారికి వాస్క్యులర్ వైద్యశిబిరాలను ఏర్పాటుచేస్తూ రూ.లక్షలు విలువచేసే వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్నారు. రోగులకు కలర్ డాప్లర్ విధానంలో అక్కడికక్కడే పరీక్షలుచేసి నరాల్లో రక్తపు గడ్డలను గుర్తించి హైదరాబాద్ తీసుకెళ్లి చికిత్స అందించి పూర్తిగా కోలుకున్నాక ఇళ్లవద్ద దించుతున్నారు. ఈవిధంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఇప్పటివరకు 20 శిబిరాలను ఏర్పాటుచేసి 300మందికి స్వస్థత చేకూర్చారు.



కిర్లంపూడిలో ఉచిత వైద్యశిబిరానికి వచ్చిన వారు

గండేపల్లి: భక్తులకు చేసే సేవలో ఉన్న తృప్తి మరెందులో లేదంటారు నాగేంద్రచౌదరి. నీలాద్రిరావుపేట శివారున రుచి దాబా (హోటల్), లాడ్జిల్లో దుర్గాభవానీ, అయ్యప్ప భక్తులకు అయిదేళ్లుగా ఉచితంగా వసతి సమకూరుస్తున్నారు. దుర్గాభవానీ, అయ్యప్ప స్వామి వ్రతం స్వీకరించి సుదూర ప్రాంతాల నుంచి కాలినడకన, సైకిళ్లపై వచ్చే భక్తులకు తనకు ఉన్నంతలో సేవ చేస్తూ తరిస్తున్నారు. వారికి ఉచితంగా ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనాలు, రాత్రి టిఫిన్, పాలు, వసతి కల్పిస్తున్నారు. అంతేకాదు..ప్రభుత్వ పాఠశాల ఎదురుగా సోమాలమ్మతల్లి గుడి నిర్మాణం, రోజూ పూజలు, ఏడాదిలో అమ్మవారికి వారోత్సవాలు నిర్వహిస్తూ అన్నదాన కార్యక్రమాలు చేస్తున్నారు. వికలాంగులు, సాధువులకు హోటల్లో భోజనం, వసతి ఉచితంగా సమకూరుస్తున్నారు. అనాథలెవరైనా మృతి చెందితే సొంత ఖర్చులతో దహన సంస్కారాలు చేస్తున్నారు. ఆర్మీ ఉద్యోగులు రహదారి గుండా వెళ్తూ ఉంటే వారికి ఉచిత భోజన, వసతి కల్పిస్తున్నారు. పర్యావరణ ప్రియులకు నాగేంద్రచౌదరి మొక్కలు అందజేస్తున్నారు.



భక్తులకు భోజనం వడ్డిస్తున్న నాగేంద్రచౌదరి

సీమంతాలు.. అన్నప్రాసన

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రత్తిపాడు లయన్స్ క్లబ్‌లో సామూహిక సీమంతాలు, అన్నప్రాసన శనివారం వేడుకగా జరిగాయి. ఎమ్మెల్యే సత్యప్రభ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీడీపీవో ఆర్వీఎస్ లక్ష్మి, అంగన్‌వాడీ సిబ్బందితో కలిసి వేడుక నిర్వహించారు. అనంతరం చంటిపిల్లలకు అన్నప్రాసన చేశారు. నాయకులు తమ్మయ్యబాబు, కొమ్ముల కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.



వేడుకలో కానుకలు అందిస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ, తమ్మయ్యబాబు, లక్ష్మి

నగర పంచాయతీ సమావేశంలో సమస్యల ఏకరవు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: ఏలేశ్వరం నగర పంచాయతీ సమావేశం శనివారం ఛైర్‌పర్సన్ అలమండ సత్యవతి అధ్యక్షతన జరిగింది. 20 వార్డుల్లో ప్రజల నుంచి వస్తున్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఛైర్‌పర్సన్ సూచించారు. ఇటీవల వరదలకు అప్పనపాలెం వంతెన కూలిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయని కౌన్సిలర్లు పేర్కొన్నారు. వరదలకు మంచినీటి పైపు దెబ్బతినడంతో పునరుద్ధరించామని కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. నాలుగో వార్డు కౌన్సిలర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ.. పట్టణంలో వీధి దీపాల నిర్వహణ లోపభూయిష్టంగా ఉందన్నారు.



మళ్లీ వరదబారిన పొలాలు

ఏలేరు ప్రాజెక్టు నుంచి ఐదువేల క్యూసెక్కుల వైబడి జలాలను వదులుతున్నారు. దీంతో ఇప్పటికే కాలువ గట్లకు పడ్డ గండ్ల వెంబడి వరద మరోమారు పంటలను ముంచెత్తుతోంది. రాజుపాలెంలో వాలుకాలువకు భారీ గండ్లు పడడంతో వాటికి తాత్కాలిక మరమ్మతులు చేయడానికి వీల్లేకుండా ఉంది. దీంతో ప్రస్తుతం వదులుతున్న నీరు గండ్ల వెంబడి పంటపొలాల్లోకి చేరింది. సుమారు వంద ఎకరాల్లో పంటలు పూర్తిగా నీటమునిగాయి. **-న్యూస్‌టుడే, కిర్లంపూడి**



బాలాజీ చౌక్.. ఏలేశ్వరానికే తలమానికం

దేవీచౌక్ అనగానే రాజమహేంద్రవరం, బెంజ్ సర్కిల్ అనగానే బెజవాడ గుర్తుకొస్తుంది. బాలాజీ చౌక్ నిర్మాణం ఏలేశ్వరానికే తలమానికంగా నిలుస్తోంది. ఏజెన్సీ, మైదాన ప్రాంతాలను అనుసంధానిస్తున్న ఏలేశ్వరం-నర్సీపట్నం రహదారి మధ్యన పట్టణంలో 1986 మార్చిలో వెంకటేశ్వర ఆలయాన్ని గోపు కుటుంబీకులు నిర్మించారు. నాలుగు రహదారుల మధ్యలో నిర్మితమైన ఈ చౌక్ పైభాగంలో శ్రీదేవీ, భూదేవీ విగ్రహాలు, దిగువ భాగంలో గణనాథుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఏటా వార్షిక ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. పట్టణ, గ్రామీణ ప్రజలు తమ సమస్యలపై ఈ చౌక్‌కి వచ్చే ఆందోళనలు నిర్వహిస్తుంటారు. ఆధ్యాత్మిక కేంద్రంగా, ధర్నాచౌక్‌గా వాసికెక్కింది. **-న్యూస్‌టుడే, ఏలేశ్వరం**

గుంతలు దాటడమూ ఓ కళే..!

ప్రత్తిపాడు సామర్లకోట రహదారిలో గుంతలకు దొరక్కుండా వాటి మధ్య నుంచి వెళ్లేందుకు చోదకులు హైరానా పడుతున్నారు. అడుగు లోతు, మీటరు, రెండు మీటర్ల వ్యాసంతో గోతులు ప్రమాదకరంగా ఉన్నాయి. ప్రత్తిపాడు మండలంలోని ప్రజలు ఇదే రహదారి వెంబడి సామర్లకోట, పెద్దాపురం, కాకినాడ వెళ్లాలి. పలు విద్యాసంస్థలకు సంబంధించిన బస్సులు ఇతర వాహనాలూ ఈ దారిన వెళ్లి వస్తుంటాయి. రహదారిని పునర్నిర్మించేలోపు గోతులను పూడ్చేందుకు ర.భ అధికారులు చొరవ తీసుకోవాలని పలుగ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. **-న్యూస్‌టుడే, ప్రత్తిపాడు**





తాండవలో బతుకు సమరం

ఇటీవల వర్షాలకు తాండవ ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. నదీతీరంలోని పలు ప్రాంతాల్లో ఇసుక మేటలు ఏర్పడ్డాయి. అయిదేళ్లుగా నదిలో ఇసుక నిల్వలు లేకపోవడంతో స్థానికంగా ఎడ్లబండ్లపై ఇసుక తరలించే కూలీలకు పని దొరకని దుస్థితి. ప్రస్తుతం నదిలో పెద్ద ఎత్తున నీరు ఉన్నప్పటికి కాస్తోకూస్తో చేసిన ఇసుకను బయటకు తీసేందుకు నదిలో చేపలు పట్టినట్లుగా కూలీలు ఇసుక వేట ప్రారంభించారు. చిన్న చిన్న ప్లాస్టిక్ తొట్టెలో నదిలోని ఇసుకను సేకరించి ఒడ్డుకు చేర్చి దాన్ని ఎడ్లబండ్ల ద్వారా పట్టణప్రాంతానికి తరలించి ఉపాధి పొందుతున్నారు. **- న్యూస్‌టుడే, తుని గ్రామీణం**



తాళ్లూరు ఆలయం వద్ద దీక్షలో నాయకులు, భక్తులు

బాధ్యులను అరెస్టు చేయాలి

గండేపల్లి: తితిదే లడ్డూ అపవిత్రతకు పాల్పడిన వారిని అరెస్టు చేసి సీబీఐ విచారణ చేయాలని జనసేన ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్ అన్నారు. శనివారం తాళ్లూరు జీయ్యన్నస్వామి మఠంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో దీక్ష చేపట్టారు. దీక్షకు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయశ్రీనివాస్ సంఘీభావం తెలిపి రమేష్‌కు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు.

లక్ష్మీగణపతిని దర్శించుకున్న మాజీమంత్రి ముద్రగడ

కిర్లంపూడి, న్యూస్‌టుడే: కిర్లంపూడి మార్కెట్ సెంటర్‌లో ఉన్న లక్ష్మీగణపతి ఆలయంలో స్వామివారిని మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం, ఆయన కుమారుడు గిరి దర్శించుకుని పూజలు చేశారు.

గడువులోగా గృహ నిర్మాణాలు పూర్తిచేయాలి

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి అవాస్‌యోజన పథకంలో మంజూరు చేసిన గృహనిర్మాణాలు గడువులోగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే యనమల దివ్య సూచించారు. శనివారం తేటగుంట కార్యాలయంలో ఆమెకు డీఈ శ్రీనివాసరావు, ఏఈ ముద్రగడ నాయుడు గృహ నిర్మాణ నివేదికను అందజేశారు. ఆమె మాట్లాడుతూ.. పునాది దశలో ఉన్న ఇళ్లనిర్మాణాలు 2025 మార్చికి పూర్తి చేయాల్సిందిగా సూచించారు.

తుని: సకాలంలో లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని గృహనిర్మాణశాఖ అధికారులు సూచించారు. పురపాలక సంఘ కార్యాలయంలో శనివారం 'మన ఇల్లు - మన గౌరవం' పేరున అవగాహన సదస్సు నిర్వహించారు. మాజీ పురపాలక ఛైర్మన్లు యినుగంటి సత్యనారాయణ, కుసుమంచి శోభారాణి మాట్లాడారు. పురపాలక కమిషనర్ ఎ.వెంకట్రావు, గృహనిర్మాణశాఖ ఏఈ టి.సాయిబాబా మాట్లాడుతూ.. అన్ని ఇళ్లు వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాలన్నారు. ఇంటి నిర్మాణం ప్రారంభించిన లబ్ధిదారులకు ఒక్కో దానికి యూనిట్‌కు రూ.1.80 లక్షలు దశలవారీగా బిల్లులు చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ మొత్తం తిరిగి చెల్లించనవసరం లేదన్నారు. కుక్కడపు బాలాజీ, కర్రి శ్రీదేవి, కుసుమంచి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే దివ్యకు నివేదిక అందజేస్తున్న గృహనిర్మాణశాఖ అధికారులు

శంఖవరం: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తిచేయని వారు మార్చి 31లోగా పూర్తి చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి వై.సురేష్‌బాబు అన్నారు. సీతంపేటలో శనివారం ఆయన పర్యటించారు. మన 'ఇల్లు-మన గౌరవం'పై అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పంచాయతీ కార్యదర్శి చక్రవర్తి, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

ఉచితంగా మందుల పంపిణీ

తొండంగి: ఒంటిమామిడి దివీస్ ఫార్మా సంస్థ ఆధ్వర్యంలో వాకదారిపేటలో శనివారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. పశువైద్యాధికారి నరసింహారావు హాజరై గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలకు పరీక్షలు చేశారు. రూ.1.50 లక్షల విలువ చేసే మందులు ఉచితంగా పాడి రైతులకు అందజేశారు. దివీస్ మేనేజర్ ఆర్.సుధాకర్, ప్రతినిధి బి.వాసుబాబులు పాల్గొన్నారు.

ముగిసిన ఉపవాస ప్రార్థనలు

గండేపల్లి(జగ్గంపేట), న్యూస్‌టుడే: జగ్గంపేట టవర్ కాలనీలో మూడు రోజులుగా జరుగుతున్న ఉపవాస ప్రార్థనలు శనివారంతో ముగిసినట్లు పాస్టర్ సురేంద్రకుమార్ తెలిపారు. పాస్టర్లు సురేంద్రకుమార్, నటరాజన్ లాజరస్, గ్రేస్ విక్టర్, సంతోష్‌రెడ్డి, సుభాకర్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

అవీ ఇవీ అన్నీ

పురపాలక ఉద్యోగుల బదిలీలు

తుని: పురపాలక సంఘంలో పలువురు ఉద్యోగులు బదిలీ అయ్యారు. మేనేజర్‌గా సామర్లకోట నుంచి అచ్యుత్, సీనియర్ అసిస్టెంట్లుగా మండపేట నుంచి టి.ఆసీష్, గొల్లప్రోలు నుంచి కె.ఈశ్వరరావు, సునీల్‌కుమార్ వచ్చి విధుల్లో చేరారు.

రోజూ వ్యాయామంతోనే గుండెకు రక్ష

గండేపల్లి: సూరంపాలెం ఆదిత్య ఫార్మసీ కళాశాలలో శనివారం అంతర్జాతీయ హార్ట్ డే నిర్వహించినట్లు ప్రిన్సిపల్ రవిశంకర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. రోజూ వ్యాయమంతోనే గుండె బాగా పనిచేస్తుందన్నారు.

తాళ్లూరు పాఠశాలను తనిఖీ చేసిన డివైఈవో

గండేపల్లి: తాళ్లూరు జడ్పీ పాఠశాలను డివైఈవో ఎన్.వెంకటేశ్వరరావు తనిఖీ చేశారు. హెచ్‌ఎం సత్యనారాయణ మాట్లాడుతూ.. వార్షిక తనిఖీల్లో భాగంగా డివైఈవో ఏడుగురు ప్యానల్ ఎక్స్‌పర్ట్స్ ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులను రివ్యూ చేశారన్నారు. 14ఏళ్ల తర్వాత శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన తనిఖీల్లో డివైఈవో, ఎక్స్‌ఫర్టులు పాల్గొన్నారు.

'లడ్డూ ప్రసాదంపై అసత్యపు ప్రచారం తగదు'

తుని గ్రామీణం: తిరుమలలడ్డూ ప్రసాదంపై అసత్యపు ప్రచారం చేస్తున్న నాయకులకు ఆ భగవంతుడు మంచి బుద్ధిని ప్రసాదించాలని కోరుకున్నట్లు మాజీ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. కొత్తాంలోని వెంకన్న ఆలయంలో శనివారం యనమల కృష్ణుడుతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.

గండేపల్లి: ప్రస్తుత సీఎం చంద్రబాబు లడ్డూ మీదే అబద్ధపు ప్రచారం చేస్తున్నారని వైకాపా ఇన్‌ఛార్జి తోట నరసింహం అన్నారు. శనివారం తాళ్లూరు జీయ్యన్న మఠంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేశారు.

'పింఛను తప్ప ఒరిగిందేమీ లేదు..'

గండేపల్లి(జగ్గంపేట): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పింఛను తప్ప ఏ పథకాలు అమలు చేయలేదని సీపీఐ(ఎంఎల్)లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బుగత బంగారురావు అన్నారు. శనివారం జగ్గంపేట రిటైర్ట్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.

వినికిడి పరీక్షలు

తుని పట్టణం: పురపాలక ఉద్యోగులు, వెన్ననర్ల సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా పలువురికి వినికిడి పరీక్షలను శనివారం చేశారు. పట్టణంలోని రాజాబాబు పార్కు సమీపంలో ఉన్న సంఘ భవనంలో 28 మందిని పరీక్షించారు.

మర్లపాడు పాఠశాల ఉపాధ్యాయుడి సస్పెండ్

తుని గ్రామీణం: మర్లపాడు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు దుక్కా నాగేశ్వరరావు(ఎస్‌జీటీ) ఉన్నతాధికారుల పట్ల అనుచితంగా వ్యవహరించడంతో డీఈవో సస్పెండ్ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

బైక్ చోరీపై కేసు నమోదు

తుని: పట్టణంలోని శాంతినగర్‌లో ఈనెల 5న బైక్ చోరీ అయ్యిందని ఓ ఉద్యోగి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేశామని హెడ్‌కానిస్టేబుల్ ఎన్.శ్రీనివాస్ తెలిపారు. స్థానికంగా ఉన్న ఓ సహకార బ్యాంకులో ఉద్యోగిగా ఉన్న గాలిబ్ తన ఇంటి ముందు బైక్ పార్కింగ్ చేసి ఉంచగా చోరీ జరిగిందన్నారు.

రోడ్డు సొగసు చూడతరమా..!

కిర్లంపూడి, జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఎందరో ప్రజాప్రతినిధులు రోజూ తిరిగే రహదారి ఇదీ. ఒక చివర జాతీయ రహదారి మరో చివర రాష్ట్ర రోడ్డు. రోడ్డు వెంబడి 12 గ్రామాలు, కిర్లంపూడి, జగ్గంపేట రెండు మండలకేంద్రాలు.. జగ్గంపేట నియోజకవర్గ కేంద్రానికి ఇదే ప్రధాన రహదారి. గత ప్రభుత్వంలో ఈ రోడ్డును విస్తరించేందుకు ర.భ.శాఖ రూ.29.09 కోట్లతో 2021 ఆగస్టు 8న అప్పటి హోంమంత్రి సుచరిత పనులకు శంకుస్థాపన చేశారు. సుమారు 14 కి.మీ. పొడవు ఉన్న ఈ రోడ్డులో 40 శాతం పనులు జరిగాయి. గడచిన ప్రభుత్వం రూ.ఆరు కోట్ల బిల్లుల బకాయిలు ఇవ్వడం లేదనే కారణంతో అర్థాంతరంగా పనులు ఆగాయి. సుమారు ఏడాదిన్నర కావస్తుంది. అప్పటి నుంచి ప్రజల పాట్లు వర్ణనాతీతం. పడుతూ లేస్తూ ప్రయాణం సాగిస్తూ రోజూ ప్రమాదాల బారిన పడుతున్నారు. దీనిపై ర.భ. ఏఈఈ వర్మను వివరణ కోరగా ప్రభుత్వానికి రోడ్డు దుస్థితిపై వివరించామని నిధుల విడుదలకు ప్రజాప్రతినిధులు కృషిచేస్తున్నారని త్వరలోనే నిధులు సమకూరతాయని ఆ వెంటనే పనులు చేపడతామన్నారు.



రామవరం శివారున కల్వర్టుపై గుంత.. స్థానికులు కర్రలు కట్టారిలా..



రామవరంలో..



రాజుపాలెం సుబ్రహ్మణ్యస్వామి ఆలయం వద్ద పాట్లు



రామవరం-గోనేడ మధ్య భారీగుంతలు..

केनरा बैंक కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వరంగ సంస్థ)

జనరల్ అడ్మినిస్ట్రేషన్ సెక్షన్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, 1వ అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008.

ఫోన్ : 0866-2428877, 9440905184; ఇ-మెయిల్: pecovij@canarabank.com

ఆవరణ కావలెను

మా బ్రాంచ్ కొరకు ఈ క్రింది ప్రాంతాలలో అవసరముగు పవర్‌లోడ్ మరియు మెయిన్‌రోడ్డుపై వెంటనే ఆక్రమించుటకు సిద్ధంగా ఉన్న కమర్షియల్ స్పేస్ కావలెను. గ్రౌండ్‌ఫ్లోర్‌కు ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తిగల యజమానుల నుండి **టూ బిడ్ పద్ధతిలో** ఆఫర్లను ఆహ్వానించబడుతున్నాయి.

నెం	ప్రాంతం	జిల్లా	కార్పెట్ ఏరియా
1	ఎ వి నగరం (అలవిల్లి వెంకట నగరం)	కాకినాడ జిల్లా	1900 చ॥అ॥*

*(+/- 10% వ్యత్యాసం అనుమతించబడుతుంది)

వివరములు బ్యాంక్ వెబ్‌సైట్ https://www.canarabank.com/tenders లో ఉంచబడ్డాయి. అవసరమైన దరఖాస్తు ఫారమ్‌లను పైన పేర్కొన్న కార్యాలయం నుండి పొందవచ్చు లేదా బ్యాంక్ వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. **దరఖాస్తు సమర్పణకు చివరి తేది 15.10.2024 మధ్యాహ్నం 3.00 గంటల వరకు.** ఒకవేళ తదుపరి సమాచారం, సవరణలు, మార్పులు ఏవైనా ఉన్నచో, బ్యాంక్ వెబ్‌సైట్‌లో మాత్రమే పొందుపరచబడతాయి.

ప్రదేశం: విజయవాడ
తేది: 29.09.2024

సం/- అసిస్టెంట్ జనరల్ మేనేజర్
విజయవాడ సర్కిల్

(c) eenadu